VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

* * Regd No. H. 203

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

సంపుటి 15, సంచిక 347] విజయవాడ 22—3—1966 మంగళవారం [6 పేజీలు 10 పై.

వాల్కాట్‌పై మద్రాసు కోర్టులో చార్జిషీటు దాఖలు

మద్రాసు, మార్చి 21

అంతర్రాష్ట్రీయ కొంగ్యాపారులు రోయల్ వాల్కాట్, ఎడోర్డ్‌లపై నేడిక్కడ పూనమల్లి సబ్ డివిజన్ మేజిస్ట్రేటు కోర్టులో కేంద్ర లంచగొండి నిరోధకశాఖవారు చార్జిషీట్లు దాఖలు చేశారు.

ఖాషా ప్రాతిపదికపైనే పంజాబ్ రాష్ట్ర పునర్విభజన

పార్లమెంటరీ కమిటీ సిఫారసులకు ప్రభుత్వామోదం

లోక్‌సభలో హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21

ప్రస్తుత పంజాబ్ రాష్ట్రాన్ని భాషాప్రయుక్తగా పునర్నిర్మించడానికి కేంద్రప్రభుత్వం సమ్మతించింది. అని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా యీ రోజు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ పునర్నిర్మాణం పార్లమెంటరీ కమిటీ నివేదిక సూచించిన పద్ధతుల్లో జరపడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అనుకుంటున్నది. అని ఆయన చెప్పారు.

పంజాబ్ రాష్ట్ర జనసంఘ నాయకులు తన నిరాహార దీక్షను విరమించడానికి సమ్మతించినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

రాష్ట్ర పునర్నిర్మాణంలో సరిహద్దులు నిర్ణయించేటందుకు నిపుణుల సాయంకోసం కోవడం జరుగుతుంది. కొత్త రాష్ట్రం ఏర్పాటు ఖచ్చితంగా భాషా ప్రాతిపదికపైన మాత్రమే జరుగుతుంది. అందులో కులమత అంశాలకు ఎలాంటి ఆస్కారం వుండదు. భాషారీత్యాగూ, యితరత్రా సూపైనారిటీ లేగా వుండే ప్రజలకు, యా రాష్ట్ర విభజన పరిధిలోగా యేర్పడే మూడు యూనిట్లలోనూ సంపూర్ణమైన రక్షణ వుంటుంది, అని ఆయన చెప్పారు.

నూతన సమస్యపై యిటీవల చెలరేగిన ఆందోళన సందర్భంలో మరణించిన వారి కుటుంబాలపట్ల, నష్టపడిన వారి పట్ల శ్రీ నందా తన సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ రోజు సాయంత్రం 7½ గంటలకు తన దీక్షను విరమించు కొంటున్నారు.

గత రెండు రోజులుగా పంజాబ్ జన సంఘ్ నాయకులతో తాను జరిపిన చర్చల వివరాలను గురించి నందా మంత్రి వర్గ సహచరులకు తెల్పారు.

శ్రీ నందా పంజాబ్ జన సంఘ్, ఏక్తా సమితి, ఆర్యసమాజ్ నాయకులతో చర్చలు జరిపారు.

మంత్రివర్గ సమావేశము సుమారు గంటన్నరపైగా జరిగింది.

నూతన సమస్యపై హోంమంత్రి నందా ఈ రోజు సాయంత్రం లోక్‌సభలో ప్రకటన చేస్తారు.

పంజాబ్ జనసంఘ్‌నాయకుడు దీక్ష విరమించడానికి నిర్ణయించుకున్నట్లు వార్త రాగానే శ్రీ నందా ప్రధాని ఇందిరాగాంధితో సంభాషణలు జరిపారు.

తర్వాత ఆయన లోక్‌సభ స్పీకర్‌ను కూడా కలుసుకున్నారు.

వేతన సంఘ రెండవ నివేదికకు గడువు పొడిగింపు

హైదరాబాదు, మార్చి 21

ప్రభుత్వంచే నాయమూర్తి శ్రీ ఎస్. డి. కృష్ణారావుకో నియమింపబడిన వేతన నిర్ణయక సంఘం రెండవ తాత్కాలిక నివేదికను సమర్పించడానికి గడువు కోరినందున, మార్చి ఆఖరు వరకు గడువును పొడిగించడం జరిగిందని ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి శాసనసభలో చెప్పారు.

శ్రీయుతులు అత్తలూరి సర్వేశ్వరరావు (కమ్యూ) డి. శీతారామయ్య తదితరుల ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి పై విషయాన్ని పేర్కొన్నారు.

వేతన నిర్ణాయక సంఘం తన మొదటి తాత్కాలిక నివేదికలోని సిఫార్సుల మేరకు పుద్యోగులకు కనుపుశక్యాన్ని హెచ్చింపు చేయడం జరిగిందని శ్రీయుతులు వావిలాల, వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు.

పాకిస్తాన్‌లో భారతవ్యతిరేక ప్రచారం తీవ్రత

భారతప్రభుత్వం ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 21

భారత-పాక్‌ల సంబంధాల విషయంలో పాకిస్తాన్ పాలకుల వైఖరి మార్పు చెందుతున్నట్లు కన్పిస్తున్న లక్షణాలపట్ల భారత ప్రభుత్వం ఆందోళన చెందుతూవుంది. ఈ పరిణామాన్ని ఎప్పటికప్పుడు భారత-పాక్ సంబంధాల విషయంలో ఆసక్తిగల రాజ్యాలకు ఎరుక చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

పాకిస్తాన్‌లో రగిలి భారత వ్యతిరేక ప్రచారం ఉధృత మౌతున్నది. దానినిబట్టి వీరిలో తాష్కెంట్ ఒప్పందం ఫలితంగా యేర్పడిన సదౌహార్ద కొనసాగింపుపట్ల వీరు ఆసక్తి పడటం లేదు అని భారత ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నవి.

పాక్ విదేశాంగమంత్రి తాష్కెంట్ సదౌహార్దను మమ్ము చేయాలని దృఢ నిశ్చయంతో వ్యవహరిస్తున్నట్లు వారు భావిస్తున్నారు.

భారత ప్రభుత్వం, పాకిస్తాన్‌పై ఈ విషయంలో తన నిరసన తెలిపిందికూడా.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ అమెరికా పర్యటన సందర్భంలో యీ పరిణామాన్ని అధ్యక్షులు జాన్సన్‌సహగూడా తమకు తెలియజేయగలరని రాజధానివర్గాల్లో భావించబడుతూవుంది.

కలరాసోకి గుజరాత్ శాసన సభ్యుని మృతి

అహ్మదాబాద్, మార్చి 21

గుజరాత్ రాష్ట్ర శాసన సభ సభ్యుడు శ్రీ ఈశ్వర్‌లాల్ పోలేదాస్ (కాంగ్రెసు) కలరావ్యాధి సోకి నేటి మధ్యాహ్నం అహ్మదాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందాడు. ఇతనివయస్సు 57 సంవత్సరాలు

నాగపూర్‌లో జౌళి కార్మికసమ్మె ప్రారంభం

మూడేండ్ల బోనస్ బకాయి వెంటనే చెల్లించాలని డిమాండ్

నాగపూర్, మార్చి 21

గత మూడేండ్లుగా చెల్లించని బోనసులు చెల్లించాలని, ఇటీవల ఒక ప్రభుత్వ ఫ్యాక్టరీ కార్మికుల కరువు భత్యంలో పెట్టిన కోతను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ నాగపూర్‌లోవున్న రెండు జౌళి మిల్లుల కార్మికులు ఈ రోజు ఉదయం నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

కార్మికుల కోర్కెలసాధనకు విదర్భ జౌళి కార్మిక సమాఖ్య లక్ష్యములు శ్రీ వి.బి.దర్వ్వన్ నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి 8 రోజులు పూర్తియ్యింది.

సమ్మె చేస్తున్న కార్మికులు, పనిలోకి వెళ్ళదలచిన కార్మికులకు ఎటువంటి అటంకం కల్గించడంలేదనిప్రభుత్వప్రతినిధిప్రకటించారు

కొద్దిమంది కార్మికులు వచ్చినా వారితోనే మిల్లులు పని చేస్తాయని మేనేజిమెంటు ప్రతినిధి అన్నారు.

40 శాతం కార్మికులు పనిలోకి వచ్చారని మిల్లు మేనేజర్లు ప్రకటించారు.

మొదటి షిఫ్టులో 70 శాతం మంది సమ్మెలో పాల్గొన్నారని, రెండు మూడు షిఫ్టులలో సమ్మెలో చేరేవారి సంఖ్య పెరుగుతుందని యూనియన్ ప్రతినిధి అన్నారు.

సమ్మె జరుగుతున్న ఫ్యాక్టరీల ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా వుందని పోలీస్ డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు.

కాలిఫరీలో గత రెండురోజులుగా సాగుతున్న విద్యార్థుల పోరాటాన్ని అణచడానికి స్కూళ్ళ మూత దానికి పాల్పడింది.

రక్షణపట్టుకింద కడలూరు జైల్లో డిటెన్యూలుగా నిర్బంధించిన 12మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు డిటెన్యూలను మద్రాసుప్రభుత్వం నిన్న సాయంత్రం విడుదల చేసింది.

ఫిబ్రవరి ప్రారంభంలో మద్రాసులో విడుదలయిన మార్క్సిస్టు డిటెన్యూల సంఖ్య ఇప్పటికిగా 1.

రాజ్యాంగం పరిధిలో నాగా సమస్య పరిష్కారం

శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21

భారత రాజ్యాంగంపరిధిలోపరిమితులలోనే నాగాసమస్యపరిష్కారమౌతుందని నేడు లోక్‌సభలో ఎదురైన వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ హామీ యిచ్చారు.

నాగాలు తీసుకొన్న వైఖరి నాగా శాంతి సంఘ సభ్యులు మైకేల్‌స్కాట్ పుష్పేశ్వాలు యేడేసినప్పటికి ఆ సమస్య పరిష్కారం పైవిధంగా మాత్రమే జరగాల్సి వుంటుందని ఆయన చెప్పారు.

నాగా ప్రతినిధివర్గం ఇటీవల ప్రధానిని కలుసుకొన్నప్పుడు ఈ విషయం స్పష్టం చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

సైనిక బలాలనిబంధనల సవరణ బిల్లుపై చర్చలో పై విషయాలను సమాధానంగా చెప్పారు.

ఆహార ఉత్పత్తిలో 7 శాతం నష్టం

శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 21

మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 6, 7 శాతం ఎలుకలవలన నష్టపోయిందని అంచనా వేయబడిందని నేడు రాజ్యసభలో ఆహారమంత్రి శ్రీ సుబ్రమణ్యం అనూప్ సింగ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రభుత్వ ఆహార ధాన్యం గోదాంలలో 0.2 శాతంనష్టం జరిగిందనిఅయనచెప్పారు.

ఇటీవల కేంద్ర ఆహార సాంకేతిక సంస్థ మెనూను వారు చేసిన సర్వేపై యీ అంచనాలు ఆధారపడి వున్నాయని తెలుస్తున్నది.

జర్మనీ ఏకీకరణలో అగ్రరాజ్యాల జోక్యం ఉండరాదు

పత్రికా విలేకరుల గోష్ఠిలో డా. హైడ్రిచ్ వివరణ

విజయవాడ, మార్చి 21

జర్మనీ ఏకీకరణ సమస్య జర్మనీ ప్రజలకు సంబంధించినది. జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ నాయకులు, జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ నాయకులు సంప్రదింపుల ద్వారా ఆ సమస్యను పరిష్కరించుకోవాలి. ఈ సమస్యా పరిష్కారంలో అగ్రరాజ్యాల జోక్యం ఉండరాదు, అని నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో భారతదేశంలోని జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ వాణిజ్య ఆర్థిక వ్యవహారాల ప్రతినిధి డా. హైడ్రిచ్ స్పష్టం చేశారు.

నేటి ఉదయం 11 గంటలకు దుర్గాపదన్ హోటల్‌లో డా. హైడ్రిచ్ పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను, ఆలీన విదేశాంగ విధానాన్ని ప్రవచిస్తున్న భారతదేశంగురించి పోవడం పట్ల ఆయన తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

పత్రికా విలేకరులడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, భారతదేశం జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను గుర్తించి, ఉన్నత స్థాయిలో దౌత్య సంబంధాలను నెలకొల్పుతానేనందువల్ల తమ దేశం నుండి భారతదేశానికి అధికంగా సహాయం లభ్యం కావడానికి వీలుకల్గుతుందేనని. గతంలో తమ ప్రభుత్వం ఇస్తానన్న ఋణ సహాయాన్ని నైతం భారత ప్రభుత్వం నిరాకరించిన ఘటనలను ఆయన ప్రస్తావించారు.

భారతదేశంనుండి పొగాకు, మైకా, మాంగనీస్, తోళ్ళు మొదలైన ముడిపదార్థాలు తమదేశం దిగుమతి చేసుకుంటున్నవని, భారతదేశంతో వాణిజ్య సంబంధాలు అభివృద్ధిచెందాలని తమ ప్రభుత్వం కోరుకుంటున్నదని అన్నారు. భారతదేశంనుండి జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ దిగుమతి చేసుకొంటున్న ముడి పదార్థాలలో, అత్యధిక భాగం ఆంధ్రప్రదేశ్‌నుండే ఎగుమతి చేయబడుతున్నదని తెల్పారు.

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లో ప్రజల జీవనవిధానాన్ని గురించి వ్యవసాయరంగం, పరిశ్రమల నిర్వహణ మొదలైన అంశాలపై పత్రికావిలేకరు అడిగిన ప్రశ్నలకు అయిన సమాధాన మిచ్చారు.

ఈ సమావేశ సందర్భంలో అల్పాహార విందు చేయబడింది. సమావేశానికి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ శ్రీ ఉమా రాజేశ్వరరావుకూడా హాజరయ్యారు.

మార్చి 28 సమ్మెకు ట్రేడ్ యూనియన్ల సన్నాహాలు

హైదరాబాద్, మార్చి 20

మార్చి 23 వ తేదీన గుంటూరులో జరిగే ట్రేడ్ యూనియన్లకు చెందిన 50 వేలమంది కార్మికులు ఒక రోజు సమ్మెచేయడానికి నిశ్చయించారని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కోశాధికారి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి తెలిపారు.

ప్రాగాటూల్స్, హైదరాబాద్‌లా మినేటెడ్ ప్రొడక్షన్స్ మొదలగు 20 పారిశ్రామిక సంస్థలకు చెందిన కార్మికులుకూడా ఆ రోజున సమ్మె చేయ నిశ్చయించారు.

తమ కోరికల కొరకే గాక రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల, ప్రభుత్వరంగ పరిశ్రమలలోని కార్మికుల, ఆర్. టి. సి. కార్మికుల న్యాయమైనవిగా కొరికలను బలపరిచేటందుకు వారా రోజున ఆ సమ్మెకు తలపెట్టారనీ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని ఆం. ప్ర. ట్రే. యూ. కాం. అనుబంధ సంస్థలుకూడా ఈ సమ్మెకు సన్నాహాలు చేయబడుతున్నారనీ శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

జంట నగరాలలో 20 కార్మిక సంఘాల సంయుక్త కార్యవర్గం నేడు సమావేశమయి 23 వ తేదీన ఒకరోజు సమ్మెకు నిర్ణయం చేశారు.

సరియైన బోనసు పథకం రూపొందించాలని, కనీసం 20 రూ.లు కిచ్చిపెట్టాలని పెంచాలనీ, జీతాలు పెంచాలనీ ఈ ట్రేడ్ యూనియన్లు కోరుతున్నాయి.

న్యూఢిల్లీ ప్రణాళికలో వ్యవసాయక్షేత్రాలకు రక్షణ యత్నాలు

శ్రీ డి. ఎ. మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 21

నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 5 పెద్ద వ్యవసాయ క్షేత్రాలను, 15 వ్యవసాయాధారిత క్షేత్రాలను సోవియట్ యూనియన్‌నుండి నాదన సంపత్తి దిగుమతి చేసుకొనడానికి ప్రభుత్వం ప్రతిపాదన వుందని నేడు రాజ్యసభలో ఆహార ఉపమంత్రి శ్రీ మిశ్రా ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఈ క్షేత్రాలను యేర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని, యంత్రాల దిగుమతి సంఖ్య, నైజాను ఇంకా నిర్ణయించలేదని ఆయన తెలిపారు.

సోవియట్ యూనియన్ నుండి దిగుమతి చేసుకొనే ట్రాక్టర్లు 14 హార్స్ పవరు గలిగినవని ప్రస్తుతం మనదేశంలోనే ఫ్యాక్టరీలలో సంవత్సరానికి తయారవుతున్న 30 వేల ట్రాక్టర్లు 35 నుండి 50 హార్సు పవరు గలిగినవని ఆయన పేర్కొన్నారు.

ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, గోవాలలో పెద్ద క్షేత్రాలను నిర్మించడానికి ప్రభుత్వం తలపెట్టిందని ఆయన చెప్పారు.

16 నుండి 20 హార్స్‌పవరు గలిగిన ట్రాక్టర్లను కెకొస్లోవేకియా సహకారంతో తయారుచేయడానికి ఒక ఫ్యాక్టరీని నిర్మించడానికి ప్రతిపాదన వుందని ఆయన తెలిపారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణంవలన సంవత్సరానికి 12 వేల ట్రాక్టర్లు తయారు కాగలవన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుల్లో పునరాలోచన

ప్రారంభమైందనడానికి తమవద్ద నిర్దిష్ట సమాచారం ఉన్నదని శ్రీ చండ్రరాజేశ్వరరావు వివరణ

హైదరాబాద్, మార్చి 20

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులలో పునరాలోచన ప్రారంభమైందన్న విషయంలో నిర్దిష్టమైన సమాచారం తమవద్ద ఉన్నదని వారి విడుదల జరిగిన పక్షంలో స్వేచ్ఛగా చర్చలు జరిగి ఈ పునరాలోచన ఒక నిర్దిష్టమైన రూపం తీసుకోగలదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ రాజేశ్వరరావు నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ ఎన్నికల ఒప్పందం గురించి కొంత మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులతో ఇష్టాగోష్ఠి సంభాషణలు జరుగుతున్నాయని ప్రకటించారు. కాశ్మీర్‌లో పాక్ దురాక్రమణ, భారతదేశంపై చైనాదాడికి సంబంధించిన విషయాల్లో మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు గతంలో పున్న అనుమానాలు తొలిగిపోయాయని చెప్పడానికి నిర్దిష్టమైన సాక్ష్యాధారాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యలపై పునరాలోచన కొంత మంది నాయకులలో కలిగిందా? లేక పోవడం వలన ఇతర సమస్యలతో పాటు మైనారిటీజాతులకు కొన్ని రక్షణలు కల్పించాలని కూడా వారు నందాను కోరారు.

సంభాషణలు ముగిసిన విమ్మట శ్రీ నందా ప్రధానమంత్రిని కలుసుకొని సంభాషణల ప్రగతిని గురించి ఆమెకు తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, మద్రాసునుండి నేడిక్కడికి వచ్చిన వెంటనే శ్రీ నందా ఆయనను పోసుచేసి ఈ సమా

(మిగతా 6 వ పేజీలో)

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీలో మొత్తంగా ప్రారంభమైందా? వివరించవలసినదిగా అడిగిన ప్రశ్నకు శ్రీ రాజేశ్వరరావు సమాధానమిస్తూ ఈసమస్యపై ఆపార్టీ అవిధంగా అధికార పైఖరి యేదీ అవలంబించ లేదు. కొంతమంది నాయకులు శ్రీయుతులు పి.సుందరయ్య, సూర్రిల్ రామమూర్తి లాంటి వారిలో ఈ పునరాలోచనప్రారంభమైంది. ఈ విషయాల్లో వారి వైఖరికి మా వైఖరికి దగ్గరగా వుంది అని అన్నారు.

వారిని నిర్బంధంనుండి విడుదల చేసిన పక్షంలో వారు స్వేచ్ఛగా చర్చలు జరుపుకొనగలరని, ఇదే వైఖరికి రాగలరని తాను భావిస్తున్నానన్నారు.

పార్టీకి చీలిక పూర్వం వివిధాలను గురించి అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ ఈ విధేయాలు చైనా దురాక్రమణ అనంతరం ఉన్నన్నమైనవి గావన్నారు. కార్యక్రమం, సిద్ధాంతాలతో సంబంధించి 1955 నాటి నుండి ఈ విధేయాలున్నవేనని, కాని ఈ కారణంతో అప్పట్లో పార్టీ చీలిపోలేదనీ స్పష్టీకరించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో కలిసిపోయే సమస్యే లేదన్నారు. ఉత్తరహిందూస్థానంలో, గుజరాత్, బీహార్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో కమ్యూనిస్టుపార్టీ బలంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమం

వచ్చే జనరల్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ తన స్వీయ బలంపైన అభ్యర్థులను నిలబెట్టిందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ బలమున్న ప్రతిచోటా కమ్యూనిస్టు పార్టీ పోటీ చేస్తుందనీ, ఇతర చోట్ల అభ్యర్థులకర పార్టీకి అభ్యర్థులను బలపరుస్తుందనీ చెప్పారు.

సీలోన్‌లో కాంగ్రెస్‌రాజకీయ గుర్తింపుకొరకు పోరాడుతున్నదనీ, కమ్యూనిస్టుపార్టీ సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకొనడానికి, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులనూ, సమతత్వ పార్టీలనూ ఓడించడానికి కమ్యూనిస్టు పార్టీ త్రిసూత్ర కార్యక్రమాన్నిగురించి ఆయన వివరించారు.

మాస్కోలో జరిగే సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభలో ఐదుగురు సభ్యులు గల భారత కమ్యూనిస్టువార్టీ ప్రతినిధివర్గం పాల్గొంటుందనీ, ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు డాంగే, యస్. ఎ. అహమ్మద్, యోగేంద్ర శర్మ, యస్. కె. కృష్ణన్, చంద్ర రాజేశ్వరరావు, భూపేష్‌గుప్తా, అవతార్ సింగ్, భవానీసేన్, అచ్యుతమేనన్ వుంటారని తెలిపారు.

రాజ్యసభ ఎన్నిక విషయంలో కమ్యూనిస్టుపార్టీకీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి మధ్య ఎలాంటి అవగాహన లేదన్నారు. అంధ్రయుంటే రాజ్యసభ సీటును కమ్యూనిస్టు పార్టీ గెలుచుకోగలదని తాను విశ్వసిస్తున్నానన్నారు.

శ్రీ రాజేశ్వరరావు ఆంధ్ర పర్యటనకై ఇక్కడ నుండి బయలుదేరి వెళ్ళుతున్నారు. విజయవాడ, గుంటూరు, వరంగల్ నల్లగొండ ప్రాంతాల్లో ఆయన పర్యటిస్తారు.

ఈ పత్రికా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి కూడా పాల్గొన్నారు.

అడవిగోడుగా వున్న అటవీశాఖ వ్యవహారాలు

శాసనసభలో శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 21

మున్సిపల్, అటవీశాఖలు రెండూ ఒకే మంత్రి నిర్వహణ క్రింద ఉన్నాయి. ఈ రెండు శాఖల పరిస్థితి ఒకే అడవిగా వుంది. అని నేడు మున్సిపల్ అటవీశాఖ పద్దుపై శాసనసభలో ప్రతిపక్షం తరపున చర్చను ప్రారంభిస్తూ శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు నిశితంగా విమర్శించారు.

స్థానిక స్వపరిపాలన ప్రాముఖ్యతను ఎలాంటి ప్రయోజనం పొందలేక పోతే ప్రభుత్వం ఏ మాత్రమూ గుర్తించినట్లు లేదు. ఒక శతాబ్దం చరిత్ర గలిగిన మున్సిపాలిటీలు ఆదాయపు వనరులు ఏ మాత్రమూ లేని అతి హీనస్థితిలో వుండటం విచారకరం. మున్సిపాలిటీలపట్ల ప్రభుత్వం సహాయ నిరాకరణ అవలంబిస్తున్నది. అంటున్నట్లనే ఇవి చేస్తున్నవి అన్నారు.

ఇవి పాడు. దానిని చట్టంలో పొందుపరచాలి.

వార్డుల విభజన విషయంలో నైతం పంచాయితీ చట్టంలోవున్న అంశాన్ని నైతం మున్సిపల్ చట్టంలో చేర్చలేదు. ఇది అవకాశంగా అధికారపార్టీ అనుకూలా, ప్రయోజనాల నుంచి చూచి అవసరమైనప్పుడల్లా ఈ వార్డుల విభజనను తారుమారు చేస్తూవుండటం జరుగుతూనే వుంది.

గ్రాంటులు

ఇక గ్రాంటుల విషయం. మున్సిపాలిటీలకు కాస్తంత ఆదాయం వనరులేవీ లేవు.

పట్టణాల దర్యాప్తు కమిషన్, మున్సిపల్ ఆర్థిక సంఘం కమిటీ సూచించినట్లు మున్సిపాలిటీలకు చక్కటివనరులను కల్పించాలి. ప్రస్తుతం చేస్తున్న తీరుగా ఉద్ధరిణి పాత్రలో ప్రతికించడం సరిగాదు.

హైదరాబాద్ కార్పొరేషన్‌నుండి ప్రభుత్వం 19 లక్షలు పన్నూలు వసూలుచేస్తూంది. ఈ కార్పొరేషన్ ఆదాయం సరిగా లేనందున ఈ పన్నును మినహాయించాలి.

అమ్మకం పన్నులో మున్సిపాలిటీలకు ఎక్కువ వాటా యివ్వాలి. ఇప్పు డిస్తున్న స్థాయిలోనూ కాదు ఏ మాత్రమూ వాటు. దీనిలో ఇంకా కొంత భాగాన్ని ఇవ్వాలి.

నీటిపన్ను మీద ఇప్పటి ఆదాయాన్ని మున్సిపాలిటీలకు ఇవ్వాలి. పనోడపు పన్ను విషయంలో సర్చార్జి చెల్లించడాన్ను, మినహాయించాలి. అన్నింటికంటా మున్సిపాలిటీలకే యివ్వాలి' అని అయన డిమాండ్ చేశారు.

మూడు ప్రణాళికలలోను మున్సిపాలిటీలను అలక్ష్యం చేసినందుకు అయన నిశితంగా విమర్శించారు.

1965 లో రూపొందించిన ఆంధ్ర, తెలంగాణా మున్సిపాలిటీల సమస్యలు చట్టం 1920 చట్టం కన్నా అధ్వాన్నంగా వుంది.

1920 చట్టంలోని లోపాలను, తప్పుగా చేసిన అవలక్షణాలను బోధించి ఈ అధ్వాన్నపు చట్టాన్ని రూపొందించారు.

1920 చట్టంలో కమిషనర్ పాలనలేదు. ఈ చట్టంలో దానికి చోటువుంది. అవసరమైనప్పుడల్లా ప్రజలు ఎన్నుకొన్నకౌన్సిలర్లను రద్దుచేసి కమిషనర్ పాలనను రుద్దుతున్నారు.

ఎన్నికల వ్యవహారం

ఇక ఎన్నికల తంతును గురించి చూస్తే గ్రామ పంచాయితీ చట్టంలోవున్న ప్రాపర్ట్ నుంధన మాదా మున్సిపల్ చట్టంలో లేదు. ఈ నిబంధనను 'ఆర్స్'లో పొందుపరిచాం గదా అని మంత్రులన్నట్టులు అంటున్నారు.

చేస్తున్నవి అన్నారు.

నూనె విషయంలో దేశం స్వయంసమృద్ధి సాధించాలంటే దుర్కువగా ఫ్రీడ్ అయిల్‌ను కనుగొనాలని అన్నారు.

ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రగతి

బరౌనీ, మార్చి 20

గౌహతి బరౌనీ, గుజరాత్ నూనె శుద్ధి కర్మాగారాలు ఉత్పత్తిని ప్రారంభించిన దృష్ట్యా, మరో ఏడాదిలో ఇండియన్ ఆయిల్ కంపెనీ, దేశంలో పెద్ద నూనె కంపెనీ కాగలదని ఆ కంపెనీ ఛైర్మన్ శ్రీ ఎ. గోపాలకృష్ణన్ నేడిక్కడ చెప్పారు.

ఈ కార్పొరేషన్ డైరెక్టర్లతో సమావేశానికి హాజరుగావడానికి శ్రీ గోపాలకృష్ణయ్య యిక్కడకు వచ్చారు.

నేడిక్కడ ఆయన పత్రికలవారితో ప్రసంగిస్తూ ఫూలిన గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారం 10 లక్షల 20 వేల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను శుద్ధిచేస్తున్నదనీ, గౌహతి నూనె శుద్ధి కర్మాగారం 75 వేల టన్నుల నూనెశుద్ధి

అంతరిక్షంలో జంటగా వ్యోమనౌకలు

సోవియట్‌వారు ప్రయోగించినపని ఊహ

బోన్. (పశ్చిమ జర్మనీ) మార్చి 21

అంతరిక్షంలో పున్న రెండు వ్యోమనౌకలు మధ్య సంధానాలు వినవస్తున్నవని, అవి సోవియట్ శాస్త్రవేత్తలు కొత్తగా ప్రయోగించినవే వుండవచ్చునని భావిస్తున్నామని పశ్చిమ జర్మనీలో బోన్ గ్రహవేధశాల డైరెక్టర్ నేడు ప్రకటించారు.

అంతరిక్షంలో మూడు సార్లు పరిభ్రమించిన తరువాత కూడా యీ రెండు నౌకలూ జంటగానే వున్నట్లు మాకు అందిన సమాచారాన్ని బట్టి చూస్తున్నాం. వీటిలో మానవ యాత్రికులు వుండి వుండాలి అని ఆయన అన్నారు.

విశాలాంధ్ర

ఎగుమతుల తగ్గుదలకు బాధ్యులెవరు?

ఎగుమతుల పరిమితి హెచ్చుగా ఉండి, దిగుమతుల పరిమితి తక్కువగా ఉండటం, విదేశీ వాణిజ్యం లాభసాటిగా సాగుతున్న దనటానికి తార్కాణం. భారతదేశం స్థితి ఇప్పుడు తద్విరుద్ధంగా ఉంది. ఎగుమతులు పడిపోతున్నాయి. దిగుమతులు పెరుగుతున్నాయి. ఫలితంగా మనకు విదేశీ మారకం కొరత తీవ్రంగా ఉంది. పరిశ్రమల కవసరమైన యంత్ర సామాగ్రి దిగుమతి విదేశీమారకం కొరత పెద్ద అవరోధంగా వుంది.

ఎగుమతులను పెంపుచేసుకోవాలనే నిరంతరం నీతిబోధలు చేయటం మినహా నిజంగా ఎగుమతి వ్యాపారాన్ని పెంపు చేసుకోవాలనే దృష్టి అసలు ప్రభుత్వానికి లేదు. దొంగ, పారిపోతూ మరెవరో దొంగ అయినట్లు కేకలువేసినట్లు, ఎగుమతుల తగ్గుదలకు తాను కాక మరెవరో కారణమైనట్లు ప్రభుత్వవర్గాలు మోసపు ప్రకటనలు చేస్తున్నాయి.

దిగుమతులను తగ్గించుకోటానికి మార్గాలు చెతకండి అని ఢిల్లీలో ఎగుమతి దిగుమతి సలహా సంఘంలో వాణిజ్యమంత్రి మనూభాయిషా ఒకవైపున ప్రసంగం చేస్తుండగా, అదేరోజున ఆర్థిక మంత్రి శచీన్ చౌదరి బొంబాయి పర్తకుల మహాసభలో మాట్లాడుతూ, పారిశ్రామిక ముడి సరుకులను ఇతోధికంగా దిగుమతి చేసుకునే సౌకర్యాలు కలిగించగలనని హామీ ఇచ్చారు. ప్రభుత్వ దాధ్యులకు ఈ విషయంలో నిజాయితీ, చిత్తశుద్ధి ఏదైనా ఉన్నదా అని ప్రశ్నించవలసి ఉంటుంది. దిగుమతులను తగ్గించుకుని స్వయంపోషక వ్యవస్థకు పునాదులు వేయాలనే నినాదాన్ని, సభావేదికలపై అలంకారప్రాయంగా వీరు ప్రయోగిస్తున్నారు తప్ప మరొకటి కాదు.

1965 లో వేయికోట్ల రూపాయిల ఎగుమతులు జరగగలవని అంచనా వేయగా, 807 కోట్ల రూపాయల మేరకు మాత్రమే ఎగుమతులు జరిగాయి. ఇదే సంవత్సరంలో 41 కోట్ల రూపాయల మేరగు దిగుమతులు పెరిగాయి.

ఇలా ఎందుకు జరుగుతున్నట్లు?

పాశ్చాత్య దేశాలు, భారతదేశానికి ఎగుమతులు చేస్తున్నవేగాని, మన దేశంనుండి దిగుమతులు చేసుకోటానికి నిరాకరిస్తున్నాయి. వాణిజ్య మంత్రి మనూభాయిషాతనవాస్తవాన్నిస్వయంగా పార్లమెంటులో అంగీకరించారు, కాగా అలా ప్రకటించిన వ్యక్తి, మన దిగుమతులను తీసుకోటానికి సంసిద్ధత వెలిబుచ్చుతున్న సోషలిస్టు దేశంతో వాణిజ్యం అభివృద్ధి చేయటానికి ఎందుకు చర్యలు తీసుకోవటంలేదు?

ఎంత సేపటికీ పాశ్చాత్య రాజ్యాల చుట్టూ ప్రదక్షిణచేస్తూ, పెట్టినా, తిట్టినా వారే గతి అనే దానిన మన స్వతంత్రత తప్ప ఇందు మరొక కారణం లేదు.

తూర్పు జర్మనీకి చెందిన లీప్‌జిగ్ నగరంలో మార్చి 6-15 వరకు దాదాపు 75 దేశాల ప్రతినిధులు పాల్గొన్న గొప్ప పారిశ్రామికప్రదర్శన ఒకటి జరిగింది. ఇందులో పాల్గొనవలసిందిగా లేఖ వ్రాసిన తూర్పు జర్మనీ ప్రభుత్వ ఆహ్వానానికి మనూభాయిషా సమాధానంకూడా వ్రాయలేదు. వాణిజ్య శాఖలోని ఒక సహాయ కార్యదర్శి మాత్రం హాజరయ్యారు. ఎక్కువగా ప్రయివేటు వర్తకులు, లీప్‌జిగ్ ప్రదర్శనలో భారతీయ సరకులను ప్రదర్శించారు.

రూర్పు జర్మనీపట్ల భారత ప్రభుత్వం ఈ విషయ ప్రదర్శించడానికి కారణం, ఆ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించలేదు. అలాచేస్తే పశ్చిమ జర్మనీ యుద్ధోన్మాద ప్రభుత్వానికి, అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఎక్కడ కోపం వస్తుందోననే భయమే కారణం.

తూర్పు జర్మనీలో భారతదేశానికి వాణిజ్య సంబంధాలుమాత్ర మున్నాయి. భారత దేశంలో తూర్పు జర్మనీ దౌత్య కార్యాలయం లేదు. కేవలం వాణిజ్య ప్రతినిధి కార్యాలయం మాత్రమే ఉంది.

భారత-తూర్పు జర్మనీల మధ్య తాజాగా జరిగిన ఒప్పందాన్ననుసరించి 1967 నల్లా తమయ దేశాల మధ్య వాణిజ్యం, 40 కోట్ల రూపాయలకు పెరగాలని అంచనా. కాని ఇంతవరకూ 26 కోట్ల స్థాయికి మాత్రమే చేరుకున్నది. భారత ప్రభుత్వం నిర్లక్ష్యమే ఇందుకు కారణం.

ప్రభుత్వ స్థాయిలో భారత ప్రభుత్వానికి 24 శాతం వడ్డీలో రుణం ఇస్తానని తూర్పు జర్మనీ ప్రభుత్వం తెలియచేసింది. ధానిని స్వీకరించక, ఒక ప్రైవేటు కంపెనీకి ఆ రుణం యివ్వవలసిందిగా భారత ప్రభుత్వం తిరుగు సమాధానం ఇచ్చింది. దాంతో ఆ రుణం అసలు ఎవరికీ లేకుండా పోయింది.

మనకు లాభకరమైన షరతులపై మనకు సహాయం చేస్తామన్న తూర్పు జర్మనీ ప్రభుత్వ రుణాన్ని నిరాకరించి మనపై గొంతెమ్మ షరతులు విధించే అమెరికన్ చుట్టూ ప్రదక్షిణ చేయటం చేజేతులా మనకు మనమై నష్టం కలిగించుకోవటమే గదా?

ఈ విధమైన వైఖరివలన 1964-65 ల మధ్య భారత-తూర్పుజర్మనీల మధ్య వ్యాపారం 20 శాతం మాత్రం పెరిగింది. తూర్పుజర్మనీ ప్రభుత్వాన్ని సమానహోదాలో పరిగణిస్తున్న ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం. ఇదే కాలంలో తూర్పు జర్మనీతోతన వ్యాపారాన్ని 63శాతం పెంచుకున్నది. ఆఫ్రికా దేశాలతో తూర్పు జర్మనీ వ్యాపారం పెరుగుతున్నట్లుగా, భారతదేశంతో పెరగటంలేదు.

తూర్పు జర్మనీ పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశం. రసాయనిక ఎరువులు, యంత్ర పరికరాల తయారీకి అవసరమైన యంత్రాలను, విడిభాగాలను సప్లయి చేయగల దేశం. మనదేశంలో తయారయ్యే, వస్త్రాలు, జీడిపప్పు, సుగంధద్రవ్యాలు, కాఫీ, తేయాకువంటి పదార్థాలను అది దిగుమతి చేసుకుంటున్నది.

పశ్చిమ జర్మనీ మన దిగుమతులను తీసుకో నిరాకరిస్తున్నది. ఐనా పశ్చిమ జర్మనీ నుండే మనం హెచ్చుగా సరుకులను దిగుమతి చేసుకుంటున్నాము. తూర్పు జర్మనీ మనదేశం నుండి పెద్దఎత్తున దిగుమతులను చేసుకోటానికి సంసిద్ధంగా ఉన్నా తూర్పు జర్మనీతో మాత్రం మన వ్యాపారం పెరగటంలేదు.

ఇది రాజకీయ విపక్షకాకపోతే మరేమిటి? అందులోను ఈ విపక్ష వల్ల నష్టపడేది మనమే అనే విషయం మరచిపోరాదు.

ఒక్క తూర్పు జర్మనీ విషయంలోనే కాదు. సోషలిస్టు దేశాలతో వ్యాపార సంబంధాలు అభివృద్ధి చేసుకోవడంలో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సంవత్సరాల కొద్దీ జాప్యం చేస్తున్నది. ఒప్పందాలను బుట్టదాఖలు చేస్తున్నది. వాగ్దానాలను స్వీకరించనిరాకరిస్తున్నది. ఈ విధానంద్వారా, మన ఎగుమతి వ్యాపారాన్ని మన ప్రభుత్వమే చేజేతులా కుంచింపజేస్తున్నది.

రష్యా ప్రమాదం తొలగిపోలేదట

డిన్‌రస్క్ గాభరా

వాషింగ్టన్, మార్చి 20

పశ్చిమ యూరపదేశాలు సోవియట్ ప్రమాదం హద్దుగా లేదని ప్రకటించడం రెండవరోజు చర్చనాగుచున్నది, అందుపట్ల అట్లాంటిక్ హామీలో పశ్చిమదేశాలు సమిష్టి కార్యాచరణను కొనసాగించాలని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడిక్కడ పిలిపిచ్చి ఇంటర్వ్యూలో అన్నాడు.

ఉత్తర అట్లాంటిక్ హామీని సవరించాలన్న ఫ్రాన్సు అభ్యర్థనను బిగాల్ ప్రాంతవలను, అంగీకరించమని గత సంవత్సరం ఉత్తర అట్లాంటిక్ హామీలోని 14 దేశాలు ఒక సంయుక్త ప్రకటన యిస్తూ విడుదలచేయాలని డీన్‌రస్క్ అన్నాడు.

అమెరికా, మన వైపాలు సంబంధించి అమెరికా అన్ని ప్రయత్నాలు చేసినదని సెనెట్ ప్రతినిధులతో జరిపిన ప్రత్యక్ష సంప్రదింపులలో, హార్వర్డ్‌కాలేజి తమను అందుకోవడమే విషయమంతా వర్ణించడానికి వైన లంగీకరించినదని తెలియచేసినదని అయన అన్నాడు.

హార్వర్డ్‌కాలేజి వైన అన్యాయంచేయడానికి అమెరికా ప్రజలను వైన కమ్యూనిస్టులను అన్యాయంగానాశి అమెరికా సన్నద్ధంకాదని అయన అన్నాడు.

విదేశాల్లో సమస్యల పరిష్కారానికి, హనోయి, పికింగ్ మధ్యలో, ఏ ముక్తి సంఘమను ఎవరుచేసిన మధ్యస్థాన్ని అమరికా అంగీకరించడానికి ఆయోగుగా లేదని అన్నాడు.

బొంబాయి జౌళికార్మిక సమ్మె

కార్మికవర్గ ఐక్యతను దృఢతర మొనర్చిన సమ్మె

బొంబాయిలోని 60 జౌళిమిల్లులకు చెందిన రెండున్నర లక్షలమంది కార్మికులు ఫిబ్రవరి 24 వ తేదీనుండి సమ్మె ప్రారంభించారు. ఎ. ఐ. టి. యు. సి. అనుబంధ సంస్థ గిర్నీ కాంగార్ యూనియన్ ఈ సమ్మెకు పిలుపు యిచ్చింది.

1964 సంవత్సరపు బోనస్‌కు వెంటనే యజమానులు చెల్లించాలని, కనుక ధర్నంలో 30 శాతాన్ని కోతపెడతామని యజమానులు యిచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలనేది కార్మికుల ప్రధానమైన కోర్కెలు. డి.ఎ.లో కోతపెట్టే విషయమై మిల్లు యజమానులు పారిశ్రామిక ట్రిబ్యునల్‌కి కూడా వెళ్ళారు. మహిళా కార్మికుల శిక్షించిమెటువంటి ఇతర సమస్యలుకూడా ఈ సమ్మె కారణాల్లో ఉన్నవి.

మిల్లు యజమానులు గుర్తింపు పొందిన రాష్ట్రీయ మిల్‌మజ్దూర్‌సంఘ్ (ఐ. యన్. టి. యు. సి. అనుబంధ సంస్థ).

1964 సంవత్సరపు బోనస్‌కు యజమానులు అవశ్యంగా చెల్లించడానికి, డి ఎ కోత విషయమై కన్సిలియేషన్ కోర్టుకు వెళ్ళటానికి అంగీకరిస్తూ మిల్లు యజమానులతో ఒక అవగాహనాంగీకారం కుదుర్చుకున్నది. ఐ.యన్.టి.యు.సి. నాయకులే ఈ అంగీకారానికి కారణమైనట్లయితే ఫిబ్రవరి 28 లోగా యజమానులు బోనస్ చెల్లించక తప్పేదికాదు.

రాష్ట్రీయమిల్‌మజ్దూర్ సంఘాన్ని తిరస్కరించి, గిర్నీ కాంగార్ యూనియన్ యిచ్చిన పిలుపు నందుకొని, నిరవధిక సమ్మెకు పూనుకున్నారు.

260 మంది సభ్యులుగల కార్యాచరణ కమిటీ సమ్మెకు నాయకత్వం వహించింది. ఈ కమిటీలో గిర్నీ కాంగార్ యూనియన్ కార్యవర్గ సభ్యులు వివిధ ఫ్యాక్టరీలలోని కార్మిక ప్రతినిధులు వున్నారు.

వివిధ రాజకీయ ధోరణులుగల కార్మికులు, వారి ప్రతినిధులు ఐక్యంగా సమ్మెలో పాల్గొన్నారు.

హింద్ మజ్దూర్ పంచాయత్ ఆ సంస్థ ప్రధానకార్యదర్శి డాక్టర్ పెర్నాండిస్, అధ్యక్షుడు యస్. యమ్. జోషి సమ్మెను వ్యతిరేకించారు. వారి వ్యతిరేకత కార్మికుల దృఢ దీక్షను, మనో నిబ్బరాన్ని, నిష్ఠయాన్ని ఏమాత్రం సడలింపలేకపోయింది.

గిర్నీ కాంగార్ యూనియన్ నాయకులు, మహారాష్ట్ర మంత్రివర్గ సభ్యులు మూడు దఫాలు సమావేశమయ్యారు. ప్రభుత్వంమీద విశ్వాసముంచి సమ్మెను విరమించమని మార్చి 3 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ యూనియన్ నాయకుల్ని కోరారు. వ్రాత మూలకంగా గ్యారంటీలు యివ్వమన్న యూనియన్ కోర్కెను ప్రభుత్వం నిరాకరించింది.

మార్చి 6 వ తేదీన రక్షణమంత్రి వై. బి. చవాన్ జోక్యంతో సమ్మె పరిష్కారానికి మరో యత్నం జరిగింది. గాని అవిహత లవిపమయ్యింది.

అబీద్ అలీ-మురార్జీపంథా

శ్రీ చవాన్ యీ విధానంతో జోక్యం చేసుకున్నందున కేంద్ర కార్మికశాఖ మాజీ డిప్యూటీ మంత్రి రాష్ట్రీయ మిల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అయిన అబిద్ అలీ ప్రభృతులు నిరసించారు. మురార్జీ పంథాలో సమ్మెను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని డిమాండ్ చేసారు.

బొంబాయి కాంగ్రెసునాయకత్వం యిచ్చిన సంకేతాలనుసరించి, మంత్రులు శ్రీయుతులు కాంతిలాల్ షా, పి. కె. సావంత్‌లు 10 వేల మంది కిరాయివాలాంటీర్లనుపంపించి, వాళ్లను ప్రతి మిల్లుగేటుముందుపహరాకాయించి పోలీసు వాళ్ళ రక్షణక్రింద సమ్మె విచ్ఛిన్నానికి చేసిన ప్రయత్నం ఘోరంగా విఫలమయ్యింది.

నగరంలోని 61 ట్రేడ్ యూనియనుల ప్రతినిధులు సమావేశమయి మార్చి 14 న 'బొంబాయిబంద్' జరపాలని నిర్ణయించారు. సహాయ నిరాకరణ వైఖరి అవలంబిస్తున్న హింద్‌మజ్దూర్ పంచాయతీని బంద్ తద్యమంలో చేరమని విజ్ఞప్తిచేసారు. మార్చి 11న బంద్‌జరపమని ఏకపక్షంగా హింద్‌మజ్దూర్ పంచాయతీ పిలుపు యిచ్చింది.

మార్చి 9 న తిరిగి ప్రభుత్వం సమ్మె నాయకుల్ని కలుసుకున్నది. వ్రాతమూలకంగా గ్యారంటీ యివ్వనికారకరించడంతో అ సంధానాలు విఫలమయినాయి.

చివరకు మార్చి 10 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తన పూర్వవైఖరిని మార్చుకుంది.

బోనస్ బిబ్బటానికి కాదు వ్యవహరించలేదని మిల్లు యజమానులు ప్రభుత్వానికి చెప్పారు.

గిర్నీ కంగార్ యూనియనుకు ఉద్యోగం ప్రభుత్వం యూపొందించిన విజ్ఞప్తి పత్రం ఆధారంగా తిరిగి సంధానాలు మొదలయ్యాయి.

ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కార్యాచరణ కమిటీ పరిశీలించి అచారంతిని ఎనంతరం సమ్మె విరమణకు పిలుపు యివ్వాలని అంగీకారం చేసింది. తర్వాత ఆ విజ్ఞప్తిని పరస్పరించుకొని సమ్మెను విరమించడం జరిగింది.

మార్చి 11 వ తేదీన సమావేశమయిన కార్యాచరణ కమిటీ ప్రభుత్వ విజ్ఞప్తిని సమీక్షించింది. కార్మికుల కోర్కెలు చాలవని అభిప్రాయపడింది. అయినా రాష్ట్ర సమితి తీర్మానం మేరకు అయిష్టంగానయినా ప్రభుత్వం సూచించిన సర్దుబాటుకు అంగీకరించి సమ్మెను విరమించడం జరిగింది.

ఫ్యాక్టరీల్లో మార్చి 12 న తిరిగి పని ప్రారంభ మయ్యింది.

సమ్మెకాలంలో ప్రజల కార్మికసహాయ, దాని అనుబంధ సంస్థలు అంతర్జాతీయ జౌళి కార్మిక సంఘం, బొంబాయి కార్మికుల పోరాటం పట్ల సంపీడనాన్ని వ్యక్తంచేస్తూ సందేశాలు పంపించాయి. దేశంలోని పలుకార్మిక సంఘాలు తమ సంపీడనాన్ని వ్యక్తం చేశాయి.

విజయం పొందాడనే ఉత్సాహబరితమయి పాంచజన్యం పూరించిన కార్మికులు తిరిగి ఫ్యాక్టరీలలో అడుగుపెట్టారు. ఉప్పందాన్ని ప్రభుత్వం అమలు జరపటంలో విపరీతమయితే తిరిగి పోరాటానికి సిద్ధంగా వున్నారు.

ఈ పోరాటంవల్ల కార్మికులమధ్య ఐక్యత బలపడటం, పెంపొందటమేకాదు, మిల్లు యజమానులలో, సమ్మె విచ్ఛిన్నానికి చయత్నించిన ఐ.యన్.టి.యు.సి.లోమిలాఖత్ అయినరాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకునేట్లు చేయటం సాధ్యమయింది.

బొంబాయిలోని 23 లక్షల మంది జౌళి కార్మికులకు ఏకైక ప్రతినిధి తానే అని గిర్నీ కాంగార్ యూనియన్ ఈ చరిత్ర ప్రసిద్ధ పోరాటం ద్వారా నిరూపించుకున్నది. ఈ వాస్తవాన్ని ప్రభుత్వంకూడా గుర్తించక తప్పలేదు.

మార్చి 10 వ తేదీన జీతాలు యిచ్చిన రోజున సమ్మె కొనసాగుతున్న దశలోనే గిర్నీ కాంగర్ యూనియన్ సభ్యత్వాన్ని లక్ష మంది కార్మికులు స్వీకరించారు. ఈ పోరాటం సాధించిన సత్ఫలితాలు గిర్నీ కాంగార్ యూనియన్‌కి ఎ. ఐ. టి. యు. నికి ఎట్టచాటటానికి ఘన విజయం.

శ్రీ యస్. ఎ. డాంగే

వ్యవసాయాభివృద్ధి పైనే రాష్ట్రపురోభివృద్ధి

ఆధారపడివుందని శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 20

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వ్యవసాయాభివృద్ధి మీదే ముఖ్యంగా ఆధారపడివుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాళ, భారతకృషికోత్సవాల వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యవసాయ ప్రాముఖ్యతను ప్రభుత్వం తప్పక అంచనా వేయవలసిందని చెప్పారు.

రాష్ట్రంలో పారిశ్రామికీకరణ త్వరితగతిని సాగాలని ప్రాముఖ్యం యిస్తున్నామనడంలో అర్థం వ్యవసాయాన్ని వెనక్కినెట్టివేస్తున్నట్లుకాదని ఆయన అన్నారు.

రాష్ట్ర పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాలని తాను ఆలోచిస్తున్నానని పేర్కొన్నారు.

వ్యవసాయ ఉపయోగాలకుగాను 9వందల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని అన్నారు.

ఎరువుల దిగుమతికి ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం మినహాయించేస్తున్న కేంద్ర అర్థికమంత్రి వాగ్దానంద్వారా, యెరువులు యెక్కువగా రాగలవనిపిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి యెక్కువగా సహాయం చేస్తే దేశంలోని ధాన్యంకొరతను పూర్తిగా తుడిచివేస్తామని అన్నారు.

మంచి విధానాలు అమలు పరచని ప్రభుత్వం

మహారాష్ట్ర కాంగ్రెస్ సభ్యులవిమర్శ

బొంబాయి, మార్చి 20

ప్రభుత్వంలోని అనేక మంచి విధానాలను అమలు పరచనందుకు మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాధారణ సమావేశంలో అధిక సంఖ్యాక సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఈ సమావేశంలో కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రసంగిస్తూ అన్ని సమస్యలు మైన మనం పరిశీలించి. దేశాన్ని చెడ్డగిరినే మౌలిక వ్యవహారాలలో మనం పొరపాట్లుచేసేమేమో కనుగొనాలనిఅన్నారు.

మన విధానాలలో పొరపాట్లుంటే వాటిని సరి లంగీకరించి, సవరించుకోవాలని అన్నారు.

వచ్చే హస్సాల్లో కాంగ్రెసు క్లిష్ట పరిస్థితి యెదుర్కొనవచ్చునని. శ్రీచవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.ఎ. నాయక్‌లు అన్నారు.

గుత్త నేరకరణ నివారించడం, ఆహార ధాన్యాల రోనుగోలు చేయడానికి వీలుగా, రాష్ట్రంలోని, వందదార, ఫ్యాక్టరీలను, అధీనపర్చాలనుకున్నట్లు కేంద్ర ప్రభుత్వానికి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు తెలియచేసింది.

రిజర్వుద్యోగులైన, జీవితబీమా, కార్పొరేషన్, కేంద్ర ద్యోగులపైన ఆంక్షలు విధించడంపట్ల, భూమి అభివృద్ధి ద్యోగులకిగినంతగా నిధులను పెంచడానికి క్లిష్ట పరిస్థితి యేర్పడు తున్నదని యీ కమిటీ తీర్మానించింది.

ఘనా ఆరోపణకు పెకింగ్ తిరస్కృతి

పెకింగ్ మార్చి 19

ఘనాలో విధ్వంసకారులకి చైనా సహాయం అందుతున్నదని మార్చి 16 తేదీ లేఖలో ఘనా తెలుగుబాటు ప్రభుత్వం చేసిన ఆరోపణను పెకింగ్ తిరస్కరించింది.

అగ్నిపరీక్షలో ఉత్తీర్ణమైన భారత-సోవియట్ మైత్రి

1958 లో సోవియట్ దేశంలోకూడా మన ఇన్సాన్‌వంటి సంస్థ ఎర్పాటు చేయబడింది. ఆ సంస్థపేరు "సోవియట్-భారత సాంస్కృతిక సంబంధాల సొసైటి" (ఆంగ్లంలో సంక్షిప్తంగా "సిర్స్" అనవచ్చు. మనదేశం గురించి ఆ సంస్థ అవటి ప్రజలకు పరిచయం చేయడానికై జరిపే కృషికి ఇన్సాన్ సంపూర్ణ సహకారాన్నిస్తూ వచ్చింది. అదే విధంగా మన కృషికి ఆ సంఘం చేయూత నిస్తున్నది. ఈ రెండు సంఘాలు తమ తమ వార్షిక కార్యక్రమ ప్రణాళికప్రాతిపదికన ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా సమన్వయపరచుకొని ఇరోదికవలిలాలు సంపాదించడానికి ప్రయత్నం జరుగుతున్నది. సోవియట్ ప్రజాదీవితాన్ని గురించి చాలా తయారుచేసిన ప్రదర్శనలు మనకు దొరకడం, మన జీవితాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు మనం వారికివంపడం అనేవాటిలోనుండి మన ప్రతినిధిబృందాలు వారాన్నోనించి పర్యటనకు సౌకర్యాలు కల్పించడం, అదేమాదిరిగా వారి ప్రతినిధిబృందాలను మనం ఇక్కడికి ఆహ్వానించి తగిన ఏర్పాట్లుచేయడం పూర్వం జాతీయసమితిస్థాయిలోనే జరిగేది.

ఇటీవల యీ సంబంధాలు మరో మెట్టు పైకి పోయాయి.

1963 లో పంచాబ్ యిన్సాన్, సోవియట్ ఉజ్బెకిస్తాన్‌లోని సిర్స్ శాఖలో ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకొన్నది. "సాంస్కృతిక ఒడంబడిక" ద్వి పక్షప్రణాళికగా జరిగింది. ఆ ప్రకారం, 1964-65 సంవత్సరాలలో యీ రెండు శాఖల సంబంధాలు విస్తరించబడ్డాయి. ఎగ్జిబిషన్లు, ఫిల్మ్ ప్రదర్శనలు, పుస్తకాలు, లేఖలు యిచ్చిపుచ్చుకొనడం, సందర్శకులు, ఉపన్యాసాలు మొదలయినవి యీ మైత్రిని సాంస్కృతిక రంగంలో విస్తరింప చేయడానికి పుచ్చుకొనడాలు పాటియాలా, తాష్కెంటు మధ్య ముఖాముఖి సంబంధాలు, మార్చి 1 వ తేదీ ఎటువంచాదోరోని యిన్సాన్ శాఖలు, అటు ఉజ్బెకిస్తాన్‌లోని "సిర్స్" శాఖలు "స్నేహదినంగా" జరపడం - యిదివరకే యీ ప్రణాళికలో భాగాలే. గత ఏప్రిల్‌లో ఉజ్బెక్ ప్రతినిధివర్గం పంచాబ్ రాష్ట్రం పర్యటించింది.

ఈ పర్యటన పరస్పర అవగాహన పెంచడం యీదియాలో జరిగిన పారిశ్రామిక ప్రాంతపరిశీలనకు ప్రతిపాదించారు. ఈ నిర్ణయం ప్రకారం "ద్విపక్ష సంబంధాలు" పర్యాటకుల రాష్ట్ర యిన్సాన్‌కాని పర్యాటక సోవియట్ ఫెడరేషన్ సిర్స్ శాఖలో ఏర్పడ్డవారి. దీనిని అనుసరించి, ఎప్పటికప్పుడే రెండుపక్షాల ప్రారంభమయ్యాయి.

మహారాష్ట్ర, రెండ్రాదేశ మధ్య ఎగ్జిబిషన్లు మార్చిలో జరిగింది. కేరళ, కలకత్తాలలో బంగారుపని ప్రతినిధివర్గాలు పర్యటించాయి. అదేవిధంగా ఉత్తరప్రదేశ్, ఢిల్లీ స్టేట్‌లమధ్య, తమిళనాడు, అస్సామ్‌స్టేట్ మధ్య గుజరాత్, ఆంధ్ర స్టేట్లమధ్యకూడా.

మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రచనాత్మక ప్రదర్శనం యింకా రాష్ట్ర సమితి స్థాయిలో జరగలేదు. గుంటూరుజిల్లాలో గుంటూరుమైన పారిశ్రామికవేత్తలు కొన్నిసార్లు ఉజ్బెకిస్తాన్ ప్రతినిధులతో సమావేశమయినట్లు తెలుస్తున్నది. ఇటీవలే జరిగినట్లుగా మహారాష్ట్రలో రాష్ట్రస్థాయిలో ఆర్థికమంత్రి యిచ్చిన హామీ ప్రకారం, మన రాష్ట్రంలోని సిర్స్ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాళ ఏప్రిల్ మహోత్సవ జరుగుతున్న సందర్భంలో, ఈ ఉత్సవ చరిత్రను ప్రాధాన్యాన్ని వివరిస్తూ శ్రీ కాట్రగడ్డ గంగయ్యగారు వ్రాసిన వ్యాసాన్ని విస్తృతంగా ప్రచురించాం. మిగతా భాగాలు ఈ రోజు యిస్తున్నాం-(సం).

హైదరాబాద్‌లో మార్చి 26, 27 తేదీలలో భారత సోవియట్ సాంస్కృతిక సంఘం ఆంధ్రప్రదేశ్‌శాఖ ఏప్రిల్ మహోత్సవ జరుగుతున్న సందర్భంలో, ఈ ఉత్సవ చరిత్రను ప్రాధాన్యాన్ని వివరిస్తూ శ్రీ కాట్రగడ్డ గంగయ్యగారు వ్రాసిన వ్యాసాన్ని విస్తృతంగా ప్రచురించాం. మిగతా భాగాలు ఈ రోజు యిస్తున్నాం-(సం).

శ్రీ కాట్రగడ్డ గంగయ్య

కాలం విస్తృతమయ్యింది. స్వతంత్ర భారత్ సాధిస్తున్న, సాధించగల ప్రగతి ప్రత్యక్షమయ్యేలాగా పరిచయాలు పెరిగాయి. సూరత్‌ఘర్, బరౌనీ, అంకలేశ్వర్, హర్దార్, రాంచీ మొదలైన పరిశ్రమలు రూపొందుతున్నాయి. వారాలో ఇన్సాన్ ప్రాంతం విషయమై సోవియట్‌లో 1965 జనవరి 25, 26 న జరిగిన ఒప్పందం మొదటి సహకార దస్తావేజుకి వీధిగాలు చెబుతూ, రెండవ దశాబ్దం పైతాళిక గీతిక అయ్యింది. మొదటి దశాబ్దం జయప్రదంగా ముగిసినందున ఇన్సాన్ అధ్యక్షుడు దేశమంతటా, సంవత్సరాలు పొడుగునా లభించిన తత్ఫలాలు, సహచరులు, గోష్ఠులు, ఎగ్జిబిషన్లు జరిగాయి.

ఈ విధంగా, అర్థిక సహకార ఫలితాలు ప్రాత్యక్షం, ప్రత్యేకత అనే ప్రశ్నలకు అవగాహన అయింది. రెండు దేశాలు మరింత దగ్గరవు దాదానికి, సాంస్కృతిక సంబంధాలు మరింత గట్టిపడుతుండటం పురోగమించడానికి మార్గం సుగమమైనది.

దేశరక్షణపై కృషి

మన సరిహద్దులు ప్రమాదం ఏర్పడినప్పుడు, ఇన్సాన్ దారిలో సమిధి శాఖలు రక్షణ కార్యక్రమాలలో సంపూర్ణత్వాన్నిహంలో పాల్గొనడాని దిశాలిచ్చింది. అంతే కాదు, భారత ప్రజల అభిప్రాయాలు సోవియట్ ప్రజలకు వివరించి, వారు మన దారిలో ప్రయోజనాలను తెలుసుకోవడం లేదా మైన కృషి చేసింది. ఆ కృషి ఫలించింది.

అగ్నిపరీక్షలో ఉత్తీర్ణమైన స్నేహసంబంధాలు

గతమన మూడేండ్లలోను మన దేశ సరిహద్దులు మీద పర్యాయమయిన పరాయివారి దాడికి గురియయ్యాయి. (1962 అక్టోబరు, నవంబరు, 1965 జూన్, 1965 సెప్టెంబరు) రగిలిన ఈ చిచ్చును కార్యచర్యగా ప్రజ్వరింపజేయాలని కొన్ని ఆగ్రహరాష్ట్రాలు ఆహర్నిశం విరామ మెరుగక పరిశ్రమించాయి. అనియా అంతా అశాంతికి ఆందోళనకు అయ్యే అనుమానిస్తేనని వార్తలు తాకలు జన్నాడు. కాని, సోవియట్‌మైత్రిగా ఈసోదర మారణహోమానికి ఆజ్యం పోయలేదు. కాశ్మీర్‌కలు కలిపివేయడం అశక్యమన్న మిచ్చి, అవకరలో ఆడుకొని. సత్వర, సుస్థిర శాంతిస్థాపనకై సంప్రతింపుల ద్వారా సంధిరి, సంధిద్వారా సంప్రదింపులు సాగిరంచని సదుద్దేశ సలహా నిచ్చింది. ఈ సత్సంకల్ప సత్ఫలితమే తాష్కెంటు సమావేశాలు. అంతర్జాతీయ వివాదాలను అంతరింపచేయడానికి సమకాలీన చరిత్రలో నూత్న ప్రమాణాలను ప్రకటిస్తున్న తాష్కెంట్ ప్రకటన రూపొందించడానికి సోవియట్ ప్రజలు ప్రభుత్వం, నాయకులు సల్పిన స్వార్థరహిత కృషి స్పష్టాక్షరాలలో నిలిచిపోతుంది.

"భారత, రూసీ భాయీ, భాయీ!" అన్నది అక్షరాలా నిజమని అందరికీ అర్థమవుతున్నది. సోవియట్‌లో సంబంధాలు మనదగ్గర మనుగడకు, ప్రగతికి ఎంత అవసరమో, ఎన్నడూ లేనంతగా కోట్లకొద్దీ భారతీయులకు తేటతెల్లమయ్యింది. సోదర సోవియట్ ప్రజలను గురించి పరిశీలనగా తెలిసికోవాలనీ, సంబంధ బాంధవ్యాలు దృఢతరంగా విస్తృతరీకరించాలనీ ఉత్సాహపడ్తున్నారు. ఈ యభిప్రాయప్రజాబాంధవ సమావేశం వాడుకోవడం ఇన్సాన్ కృషి చేయాలి. స్థాపించినదాదాగా నేటి పరిస్థితి మనగ్గట్టేల్లేదోనో ఇన్సాన్ సాధించిన పరిశోధనలని గణనియమే, సందేహమేమీలేదు. అయితే, ఆత్మసంతృప్తికి మాత్రమే కాదు మాత్రమూరేదు: నేటికీ, సంఘటితకృషులు గాని ప్రజలు కోట్లకొలది ఉన్నారు. వారందరినీ, సహకారంపరచే కార్యక్రమాలను ఇన్సాన్ చేపట్టాలి.

స్వతంత్ర కార్యాచరణ అవసరం

రెండు ప్రభుత్వాల మధ్య సంబంధాలు దాదా బలపడ్డాయనుకోవడం, మధ్య "పొదుకంటే పుడకలేగా ఇన్సాన్ ఎందుకు?" అని కొందరు ప్రశ్నించవచ్చును.

ప్రజల, ప్రజాసంస్థల సహకారసహకారం లేనిదే ప్రభుత్వకార్యక్రమాలెవైనా నిష్ఫలం కావా

మహిళాలోకం — మహిళాభ్యుదయం

అతివలు, వారి ఆర్థిక యిబ్బందులు

ధర్మార్థ కామమోక్షాలు, భార్యాభర్తలు కలసి సాధించడమనేది మన ధారణీయ వివాహ వ్యవస్థ ఉద్దేశము. ఇందులో నేటు ప్రధానంగావున్న "అర్థం" గురించి భార్యా భర్తలలో కలహాలు చెలరేగుతున్నాయి.

భరించేవాడు భర్తఅని మన సాంప్రదాయం. అలాగే భార్యని తన తాహతుకి తగినట్టు పోషించవలసిన భాధ్యత భర్తకి వుంది. కొన్ని సంసారాలలో భర్తలు తమ సంపాదనంతా భార్యచేతికిచ్చి తమ ఖర్చులకి, భార్యని మురిపెంగా అడుగడం రివాజయితే, మరికొందరు పద్ధతి దీనికి పూర్తి వ్యతిరేకం. "కానీ కరిచేపాకుకొందామన్న" ఆమెకు స్వాతంత్ర్యం వుండదు.

మరికొందరు మధ్యేమార్గంగా భార్యా భర్త లిరువురూ పొదుపుగా అవసరమైన ఖర్చులకు ధన వ్యయం చేస్తూ ఇద్దరూ ఒక మాటమీద వుంటారు.

మా స్నేహితురాలు శాంత భర్త నెలకి నాలుగు వందలు సంపాదిస్తాడు,

అది ఇప్పటికి పదిహేనేళ్ళయి కాపురం చేస్తున్నా దాని సాదరు ఖర్చులు, బట్టలకి వాళ్ళ పుట్టింటివారు డబ్బు ఇవ్వవలసిందే, దానికి ఏదాదికో అయిదు వందలు వచ్చే భూమి వాళ్ళవాళ్లవ్రాసిచ్చారు పనువుకుంకుమ కింద.

"అది అంటుంది: "ముప్పుడుకైనా యే పండుగకైనా మావారు తనసంపాదనలోంచి నారు ఓటీరకొనరు.నీడబ్బుందిగా అంటారు. నే కొనుక్కున్న పూలు. పేపర్లు, నా స్నేహితులకి, బంధువులకి ఇవ్వవలసి వచ్చే బహుమతులు ఆఖరికి నేను వ్రాసుచున్న పుస్తకాల కయ్యే కాగుల ఖర్చు హడా నా డబ్బుతోంచే ఖర్చు పెట్టుకోమంటారు. ప్రతిస్త్రీ తనకెంత ఆస్తి, సంపాదనవున్నా, ముప్పుటగా భర్త ఓ చీరకొనాలని అది కట్టుకుని తను సంతోషించాలని వుండదా" అంటుంది.

ఇంకోస్నేహితురాలి భర్తసరిగ్గాతఈపద్ధతికి వ్యతిరేకం. ఆమెకి పుట్టింటివారు రెండెకరాల భూమి ఇచ్చినా, దానిమీద వచ్చే డబ్బు ఆమె పేర బ్యాంకులో వేస్తాడు. నా డబ్బు యెలాగూ ఖర్చవుతుందికదా, ఇంక నీడబ్బు. నువ్వు ఖర్చుచేసుకోవడమెందుకని. ఆమెకు కావల్సినవన్నీ తనే కొంటాడు.

నీ-నా,భేదాలులేని ఏకజీవులేభార్యాభర్తలు. ఓ అణా పువ్వులు కొనుక్కోడానికైనా, అణాకి ఓ అణా వస్తువుగాని, ఇంట్లోకి కావల్సిన సామగ్రినిగాని కొనే స్వాతంత్ర్యం లేకపోతే, ఆ స్త్రీ ఈ కాపురం నే నెందుకు కాదూ! అనంటం అనే వాణ్ణి" ఖర్చులన్నవి అడవారిలో మగవారిలోనూ వుంటాయి. పొదుపుగా సంసారం చేస్తున్న గృహిణికైనా కొందరు భర్తలు, ఇంట్లో రెండు వందల ఖర్చు కనపడుతూ వుంటే ఓ వంద ఇచ్చి చాలినా, చాలకపోయినా నీ తప్పులుకనుప్పుడు నాకేం సంబంధంలేదింకా అని అరిచిగీపెట్టినా ఇంకో కానీ ఇవ్వరు.

తనూసంపాదించే శక్తిలేక, ఇటుపుట్టింటి వారివల్ల ఏమీ ఆస్తిలేని ఆగృహిణి ఆ వంద ఖర్చు సంసారంలో యెలా సర్దుబాటుచేస్తుంది? తను తినీ, తినకా పొదుపుచేసి. అడవులు, నాకీలు జెట్టి ఇడుగుపొదుగులవద్ద రహస్యంగా బదులుచేసి, వంటినేమైన వస్తువులుంటే తెగనమ్మి కాలక్షేపం చేస్తుంది.

ఒకోసారి చూస్తూ వుంటే అన్ని బాధలకి భర్తలు డబ్బు కిబ్బంది పెట్టే సంసారాలు ఈదడం గొప్ప బాధేమోననిపిస్తుంది.

కొందరు భార్యా భర్తలు తమ సంసారం బాగుచూసుకోకుండా అతిగా వారి పుట్టినింటి వారికిగాని, స్నేహితులకు, బంధువులకుగాని ఇంకా దానాలు ధర్మాలు అంటూ తనకు మాలిన ధర్మాలు చేసి సంసారానికి ముప్పు తెచ్చుపుంటారు. దేనికైనా మితం వుండాలి.

భార్యా భర్తలిద్దరూ సంపాదనకు తగినట్లు ఖర్చు అంచనావేసుకుని,ఒకరికితెలియకుండా మరొకరు అనవసరపు ఖర్చులు చెయ్యక, వున్నంతలో ఇద్దరూ సమానంగా అనుభవించాలనుకునే దృక్పథం వున్నవాడు ఆర్థిక సంబంధమైన కలతలు తొంగిచూడలేవు. కొందరు భర్తలు దుర్వ్యసనాల పాలబడి, భయంచేతో, భక్తిచేతో వస్తించి భార్యలని నగలు, ఆస్తి, అమ్మి దగాచేస్తారు. కొందరు పుట్టింటివారు ఇంకా ఆస్తి ఇవ్వలేదు,ఆసారె ఇవ్వలేదు, ఈ సారె ఇవ్వలేదని భార్యలని సాధిస్తారు.

కొందరు యెంతమంది పిల్లలని కని, యెన్నేళ్ళు సంసారం చేసినా, తాము చని పోయేటప్పుడు యింత ఆస్తివున్నా భార్యకి న్యాయంగా రావల్సినదికూడా చెందనివ్వరు. ఏదో నామమాత్ర మనోవర్తితో ఎల్లాలద్దరో మరెవ్వరిచగ్గరో ఆమె కాలక్షేపం చేయవలసిందే! "మొసుకి రాజ్యం తన రాజ్యం. కొడుకుల రాజ్యం పరరాజ్యం." అన్న సామెత వుండనే వుంది. తన సంసారంలో వున్న స్వాతంత్ర్యం పిల్లల సంసారంలో వుండదుకదా! ధర్మార్థకామ మోక్షాలలో ఇరువురు సమభాగస్థులుగా వున్నప్పుడే అది నిజమైన దాంపత్యం అనిపించుకుంటుంది. నీ ఖర్చు వేరు, నాఖర్చువేరు. నా సంపాదన నాది. నీసంపాదన నీది, నా డబ్బు నాఇష్టంవచ్చినట్టు ఖర్చుపెట్టుకొంటాను. నీడబ్బుమటుకునాఇష్టం వచ్చినట్టే ఖర్చు చేయాలి. ఇంత భేదాభావం. స్వార్థంతోవున్న దాంపత్యాలలో నిజమైన ప్రేమానురాగాలు తాకెక్కడ!

భార్యా భర్త లిరువురిలో యెవరికి ఆస్తి వున్నా, యెవరు సంపాదిస్తున్నా, ఇద్దరూ వారి కుటుంబానికి తమ పిల్లలకేకదా ఖర్చు చేస్తారు. సంసారాన్ని గుట్టుగాసామరస్యంగా నడపడానికి చాలా ఓర్మి తెలివితేటలుకావాలి.

అనవసరపు ఖర్చులుచేసి తాము అప్పుల పాలయి తమ బిడ్డల భవిష్యత్తు పాడుచేయ పిందా జాగ్రత్తగా ఒకే మాటగా సంసారం నడుపుకోవడం భార్యాభర్తలప్రథమకర్తవ్యం.

నేడు ఆర్థిక వ్యవస్థ పురుషుని చేతిలో వుంది. కాపురాలు చేస్తున్నా, విడాకులు పొందినా, భర్త మరణించినా, యెలా వున్నా చాలామంది స్త్రీలు ఆర్థిక ఇబ్బందులకు లోనవక తప్పటంలేదు. న్యాయంగా ఆమెకు కుటుంబ సభ్యులవల్ల రావల్సిన ఆస్తి హక్కుకి తోడు, స్త్రీకి కూడా స్వసంపాదనావకాశాలు పెంపొందిన నాడే ఆమె ఆర్థిక ఇబ్బందులు పూర్తిగా తొలగగలవు.

—అడవికొలను పార్వతి

తల్లులకోసం, పిల్లలకోసం సోవియట్ కృషి

సోవియట్ దేశంలో స్త్రీల పరిస్థితిని మరింత మెరుగుపర్చే విషయాన్ని గురించి మాట్లాడటానికి ముందు ప్రస్తుతం వారి పరిస్థితి ఏమిటో తెల్సుకోవడం ముఖ్యం. భవిష్యత్తు ఎలా వుంటుందో చూడగల్గడానికి అది అవసరం.

మొట్టమొదట తల్లుల విషయమే తీసుకుందాం.

సోవియట్ దేశంలో తల్లులైన కార్మిక స్త్రీలు. తల్లులు కాబోయే స్త్రీల ఆరోగ్య రక్షణకు ఒక ప్రత్యేక శాసనం వుందన్న విషయం అందరికీ తెలిసినదే. ఈ శాసనం ప్రకారం స్త్రీకి 112 రోజులు ప్రసవ సెలవు ఇవ్వబడుతుంది. గర్భిణీలోవున్న స్త్రీలకు జీతంలో కోతలేకుండా తెలికపని ఇవ్వబడుతుంది. బాలింతలయినాగాని, గర్భిణీ స్త్రీలనుగాని ఓవర్ టైము పనికి నియోగించవచ్చు, బాలింతలకు పనిసమయంలో రెండుమూడు సార్లువిశ్రాంతి ఇవ్వబడుతుంది,

పిల్లికితోడు. పారిశ్రామిక మేనేజిమెంట్లు ఆఫీసులు, ట్రేడ్ యూనియన్ కమిటీలు తల్లులైన, కాబోతున్న స్త్రీలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి కావలసిన పారిశ్రామిక సహాయం యివ్వాలని, గృహవసతులను ఎక్కువ చేయాలని, పని గంటలు తగ్గించడం, అవసరమైతే ఎక్కువ సెలవులు మంజూరు చేయడం, శాంతిగృహాలలోను వసతులను ఏర్పాటు చేయడం, పిల్లలను పెంచే నర్సరీలు, కిండర్ గార్టెనులు ఎక్కువగా నిర్మించడం మొదలైన సహాయాలు చేయాలని సోవియట్ ప్రభుత్వమూ, కేంద్ర ట్రేడ్ యూనియన్ ఆదేశిస్తున్నాయి.

ఈ శాసనాలు, నిర్ణయాలు అన్నీకూడా బచ్చితంగా అమలు జరుపబడుతున్నాయి. అందుచేతనే సోవియట్ దేశంలో తల్లులకు పనిచేయవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి, వినోద కాలక్షేపం చేయడానికి అవకాశాలు కలుగుతున్నాయి. సంవర్గపశాస్త్రా నేనుకూడ అలాంటి స్త్రీలలో ఒకర్తెనే. నా చిన్నకొడుకు మా ఫ్యాక్టరీ నెలకొల్పిన కిండర్ గార్టెన్‌లోనే పెరుగుతున్నాడు. ప్రతి ఆదివార మూ మేము వాడిని ఇంటికి తీసుకువస్తాం. మా ఇద్దరు పనిమా రైలు బస్సు మైదు అయిన తరువాత ఉపాధ్యాయుల పర్యవేక్షణ క్రింద హోమ్ వర్కు చేసుకునే నాలుగు పాఠశాలకు వెడతారు. ఆ ఉపాధ్యాయులు సాయంకాలం పిల్లలకు అల్పాహారాలు ఇవ్వడమే గాక, అటుపై మెరలైన కార్యక్రమాలను కూడా అమలు జరుపుతారు. దీనివల్ల నాకూ, నా భర్తకుకూడ జీవితం సుఖవంతం అవుతుందని పేరే చెప్పనక్కరలేదు.

అదనపు సౌకర్యాలు

ఈ పనిపాయాలు ఇంకా ఎక్కువ చేయబడతాయని, స్త్రీల పనిగంటలు ఇంకా తగ్గింపబడతాయని, వారికింకా తేలిక పనులు ఇవ్వబడతాయని, వారి జీవన పరిస్థితులు, గృహవసతులు ఇంకా మెరుగు పర్చబడతాయని చెప్పవచ్చు.

పారిశ్రామిక సంస్థలూ, ట్రేడ్ యూనియన్‌లూ, పిల్లలకోసం నిర్మించే సంస్థల సంఖ్యను ఇంకా పెంచుతాయి. ఆర్థికాభివృద్ధి పైమ అయిన తరువాత స్త్రీలకే హోమ్ వర్కు చేయించే పాఠశాలలు, బోర్డింగు పాఠశాలలు ఎక్కువగా నెలకొల్పబడతాయి. సుప్రీమ్ సోవియట్ సమావేశంలో ప్రసంగిస్తూ మాస్కో సిటీకౌన్సిలు అధ్యక్షులు బ్రోమిస్లోవ్ ఈ దిగువ విషయాలను తెలియజేశారు. 1966లో మాస్కోలోని పిల్లల సంస్థలలో నీట్ల సంఖ్య సుమారు 23 వేలకు పైగా పెంచబడుతుంది, 34 నూతన పాఠశాలలు నిర్మింపబడతాయి. ఇదంతా కూడ మాస్కో నగరంలోని తల్లుల శ్రమను చాలా తగ్గిస్తుంది. వారు మాస్కో నగర సాంస్కృతిక జీవితంలోనూ, ఇతరకార్యక్రమాలలోనూ ఇంకా ఎక్కువ చురుగా పాల్గొనడానికి అవకాశం కల్పిస్తుంది.

ప్రజా సేవారంగంలో సోవియట్ దేశంలో చాలా కృషి జరిగింది. ఇంటికి తీసుకుపోయి తినడానికి ఆహారాన్ని తయారుచేసి యిచ్చే వాకశాలలు, కాంటీనులు, లాండ్రీలు మొదలైన ఏర్పాట్లు ప్రత్యేకించి తల్లులకు ఎంతో సహాయకారులుగా వున్నాయి. వారికి ఇంటి పాకిని తగ్గిస్తున్నాయి.

ఈ పార సేవలనింకా మెరుగుపర్చడానికి ప్రభుత్వమూ, ప్రజా సంఘాలు కృషి చేస్తున్నాయి. 1966 లో ఒక్క మాస్కో నగరంలోనే 400 కొత్త భోజనశాలలు, 254 ఇతర సేవలను చేసే సంస్థలు నెలకొల్పబడతాయి. అందులకంటే ముందు ఇవి తల్లులకు అదనపు సౌకర్యాలను కలిగిస్తాయి.

వైద్య సేవా రంగంలో కూడ చాలా కొత్త సహాయపు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తల్లుల పరిస్థితిని మెరుగుపర్చడమనేది ఏటా పెరిగే సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలలో మడిపడివుంటుంది. 1966 సంవత్సరానికి సోవియట్ బడ్జెటును చూసిన వారికిది బాగా బోధపడుతుంది.

ఉజ్బెకిస్థాన్‌లో బాలమందిరాలు

బాలబాలికలందరికీ ఆనందదాయకమైన, సౌఖ్యవంతమైన బాల్యాన్ని ప్రసాదించడమే మా సమాజపు పరమ లక్ష్యం. మా దేశంలో కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వమూ, పిల్లలపట్ల మాతృ ప్రేమను ప్రదర్శిస్తున్నాయి. ఇది ముఖ్యంగా బడికిపోయే వయస్సు రాని బాలలకోసం నెలకొల్పబడే సంస్థలలోనే మనకి కనబడుతుంది. ఇప్పటివి యింకా విస్తృత మైనర్పడంద్వారా మరొక 80 వేల మంది బాలబాలికలకు స్థానాలు కల్పించబడ్డాయి. వీటన్నిటి ఫలితంగా 1959 నుండి 1965 నాటికి మా రిపబ్లిక్‌లోని కిండర్ గార్టెన్‌లలోనూ, నర్సరీలలోనూవున్న బాలబాలికల సంఖ్య 1 లక్ష 14 వేలనుండి, 2 లక్షల 45 వేలకు పెరిగింది.

ఈ సంవత్సరం ఆ సంస్థలనింకా అభివృద్ధి చేయడానికి నిర్ణయంబడింది. మా రిపబ్లిక్‌లోని కిండర్ గార్టెన్‌లలోనూ. నర్సరీలలోనూ వుండే బాల బాలికల సంఖ్యను మరో 32 వేలకు పైగా పెంచడానికిబడ్జెట్‌లో అవకాశం కల్పింపబడింది. అంటే దీని మూలంగా వందలాది కుటుంబాల జీవిత పరిస్థితులు మెరుగవుతాయి. వేలాది స్త్రీలకు ఏదో ఒక ఉద్యోగంచేసే అవకాశం ఏర్పడుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో

ఈ బాలోద్యాన పనాలు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ ముఖ్యమైనవి. మా రిపబ్లిక్‌లోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో ఈ నాలు సంస్థల సంఖ్య 1959 లో 278 వుండేవి. నేడా సంఖ్య 774 అయింది. మామూలుగా సంవత్సరం పొడవునావుండే కిండర్ గార్టెనులు, నర్సరీలేగాక, కొన్ని రుతువులలో మాత్రమే వుంచేమరాదా నిర్మాణం చేయబడుతున్నాయి. వాటిలో 2 లక్షలపైగా బాలబాలికలకు శిక్షణ యివ్వబడుతోంది.

ఈ సంస్థల కోసం, చాలా సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు పెద్దపెద్ద మొత్తాలను ఖర్చు చేస్తున్నాయి, బాలబాలికల కోసం అనేక అందమైన విశాలమైన సకల సదుపాయాలు గల్గిన భవనాలు నిర్మింపబడ్డాయి. ఇటీవలి కాలంలో ఉజ్బెకిస్థాన్‌లోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు నిర్మించిన కిండర్ గార్టెన్‌ల లోనూ, నర్సరీలలోనూ 17 వేలకుపైగా పడకలున్నాయి.

ఈ సంవత్సరంహూడా మరికొన్ని కొత్త కిండర్ గార్టెన్‌లు. నర్సరీలు నిర్మింప బడతాయి. వాటిలో వుండే బాలలకు రోజుకు మూడు లేక నాలుగుసార్లు ఆహారం ఇవ్వబడుతుంది. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్యహూడా ఎక్కువ చేయబడుతుంది. తమ పిల్లలు సురక్షితంగా వుంటారనే సంతృప్తితో ఇంకా ఎక్కువమంది స్త్రీ పురుషులు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేయడానికి వస్తారు.

కిండర్ గార్టెను ఉపాధ్యాయుల తర్ఫీదు కార్యక్రమం కూడ విస్తృతమైనర్పబడుతోంది. వారి యోగ్యతలు మెరుగవుతున్నాయి. ఈ ఉపాధ్యాయులను తర్ఫీదు చేసే పాఠశాలలు ఉజ్బెకిస్థాన్‌లో అరవున్నాయి. వాటిలో 3 వేల మంది తర్ఫీదు పొందుతున్నారు. ఆ ట్రైనింగు పాఠశాలల్లో మూడు తాష్కెంట్, అందిజాన్, బుఖారా నగరాలలో వున్నాయి. ఈ మూడు పాఠశాలలూ గ్రామీణ కిండర్ గార్టెనులలోనూ, నర్సరీలలోనూ పని చేసే ఉపాధ్యాయులను తర్ఫీదు చేస్తున్నాయి. అనేగాక తాష్కెంట్ లోనూ, ఫర్గానాలోనూ వున్న టీచర్స్ ట్రైనింగు కాలేజీలు ఉన్నత విద్యావంతులైన నిపుణులను తర్ఫీదు చేస్తున్నాయి. ఇప్పుడు మా రిపబ్లిక్‌లోగల కిండరు గార్టెనులలోనూ, నర్సరీలలోనూ మొత్తం 15 వేల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వారిలో 2 వేలమంది ఉన్నత విద్య నభ్యసించినవారు. త్వరలోనే ఈ సంఖ్య ఇంకా పెరుగుతుంది.

ప్రథమ దశ

ఈ కిండర్ గార్టెనులూ, నర్సరీలూ, స్త్రీలకు ఏదో ఒక ఉద్యోగంచేసే అవకాశాన్ని కలుగజేయడమేగాక, బాలబాలికల విజ్ఞానవికాసంలో ప్రథమ దశగాకూడ ఉపకరిస్తాయి. ఆ సంస్థలలో బాలబాలికల కివ్వబడే విజ్ఞానంలో శారీరక, మానసిక, నైతిక శిక్షణలన్నీ వుంటాయి. వాటిలో పనిచేసే ఉపాధ్యాయులు చాలా మంది సృజనాత్మక కార్యకలాపాలపట్ల ఎక్కువ ఆసక్తిని చూపుతున్నారు. క్రిందటి సంవత్సరం జరిగిన సోవియట్ దేశ ఆర్థిక విజయాల ప్రదర్శనలో బుఖారా, సమర్కండ్, ఫెర్గనా, తాష్కెంటులలోని కిండర్ గార్టెనులలో పని చేసే ఉపాధ్యాయ ప్రతినిధులుకూడా వచ్చి పాల్గొన్నారు.

పాఠశాలకు పోయే వయస్సురాని బాలబాలికలకిచ్చే విజ్ఞాన బోధనలో ఇంకాఉత్తమ పద్ధతులను కనిపెట్టడంకోసంఅన్వేషణహూడా కొనసాగుతూనే వుండుంది.

ఈ కిండరు గార్టెనుల అభివృద్ధికి ప్రజా సంస్థలు ముఖ్యంగా స్థానిక సోవియట్లు ఉపసంఘాలు ఎక్కువ చురుకుగా పనిచేస్తున్నాయి. ఆర్థి దంపతులు తమ పిల్లలను ఈ కిండర్ గార్టెనులకు పంపేటట్లు చేయడం ద్వారా కాను. ఆ సంస్థకు వార సహాయాన్ని ఏర్పాటు చేయడం ద్వారాను విద్యా శాఖాధికారులకు వారు రోడ్పడుతున్నారు. ఇలాంటి పౌర సహాయాలు ఫెర్గనా, సమర్కండ్, బుఖారా, తాష్కెంట్, అందిజాన్ ప్రాంతాలలో బాగా అభివృద్ధిస్తున్నాయి. ఈ అభిమానులు కిండర్ గార్టెనులను, నర్సరీలను మరమ్మతులు పని చేసి పెడతారు.వాటి చుట్టూ చెట్లను, ఉద్యానవనాలను నాటి పెడతారు. రవాణా సదుపాయాలను కలిగిస్తారు. ఈ సంస్థల నిర్వహణలో తల్లిదండ్రుల కమిటీ కూడ ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నది.

బడికిమాయే వయస్సురాని బాలబాలికలకు విజ్ఞాన బోధనచేసే ఈ పద్ధతి అయితే కాస్తుకు అభివృద్ధి చెందుతుంది, 1970 నాటికి ఈ నర్సరీలకూ, కిండర్ గార్టెనులకు హాజరయ్యే బాలల సంఖ్య 5 లక్షల 50 వేలు అవుతుంది. అయితే ఇది దానంతటదే పెరుగుతుందని అనుకోవడాడు. ఫ్యాక్టరీలు, ఆఫీసులు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ క్షేత్రాలు అధికపరుచుంటా ఈ విషయమై ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఈ సంస్థలకు వాపసిన నూతన భవనాలను నిర్మించి పెట్టడానికి, వున్నవాటిని విస్తృత మైనర్పడానికి వారు పూనుకోవాలి.

ఐ. తోఖ్ఖోజయేవా

(ఉజ్బెక్ రిపబ్లిక్ విద్యాశాఖ డిప్యూటీ మంత్రిణి)

ధాన్యం దిగుమతి అప్రతిష్ఠాకరం

శ్రీ కె.యల్.రావు ప్రకటన

నాగార్జునసాగర్, మార్చి 17

ఇంజనీర్స్ (ఇండియా) ఇన్‌స్టిట్యూషన్. నాగార్జునసాగర్ ఉపకేంద్ర సంఘపు వార్షికోత్సవంలో కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డా॥ కె. యల్. రావు ప్రారంభోపన్యాసంయిస్తూ, చిరకాలం విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం మన జాతీయ ప్రతిష్ఠకు భంగకరమని చెప్పారు. ప్రారంభంలో ఎన్నోకష్టాలకు గురైనప్పటికీ ప్రజలు కష్టించి పని చెయ్యడం ద్వారానే ఏదేశమైన గొప్పదేశం కాగలదని అయన చెప్పారు, ప్రపంచంలో వ్యవసాయం క్రింద వున్న భూమిలో భారతదేశంలో వ్యవసాయం చేయబడుతున్న భూమి మూడవవంతు ఉన్నప్పటికీ, మనం విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వస్తున్నదనీ. అందుకు కారణం మనదేశంలో ఎకరంలో వందించే పంట 5, 6 వందల పౌన్లకంటే ఎక్కువ లేకపోవడమేనని చెప్పాడు.

అదే సమయంలో స్పెయిన్‌వంటి దేశాల్లో ఎకరానికి వంట మూడు వేల పౌన్లు వుందని అన్నారు. అందుకు కారణం తగిన నీటి పారుదల సౌకర్యాలు లేకపోవడమేననీ, మన దేశంలో 8 కోట్ల ఎకరాల భూమికి, మూడు కోట్ల ఎకరాల భూమికి మాత్రమే నీటిపారుదల సౌకర్యాలు వున్నాయనీ చెప్పారు. స్వతంత్రం వచ్చిన తర్వాత నీటిపారుదల సౌకర్యాలు కల్పనకు అంకుర్పాణ జరిగిందనీ, యింతవరకు 2,200 కోట్ల రూపాయల ఖర్చుతో సుమారు 500 ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టామనీ అన్నారు.

500 ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిఅయితే, సుమారు ఏబులగుకోట్ల నలభై లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు ఏర్పడగలవని చెప్పారు.

ఏళ్ళిబెంగాల్లో ఇటీవల జరిగిన సంఘటనలను విమర్శించారు.

భారతదేశం ప్రస్తుతం అధికాహారోత్పత్తి చేయవలసివుందనీ,అందుకుఇంజనీర్లు, వ్యవసాయదార్లసహకారం అవసరమని చెప్పారు.

నాగార్జునసాగర్ పని బాగా జరుగుతున్నందుకు చీఫ్‌ఇంజనీర్‌ని, ఆయన సిబ్బందిని ప్రశంసించారు.

తర్వాత భారతదేశం త్వరితగతిని అభివృద్ధి పొందుతోందనీ. యిక్కడ యింజనీర్లు సమర్థవంతులనీ అమెరికా ప్రతినిధి హూవర్ ప్రశంసించారు.

సభా ప్రారంభంలో అతిథులకు చీఫ్ ఇంజనీరు రంగస్వామి స్వాగతం చెప్పారు. రాబోయే కార్యదర్శి శ్రీ పి. వి. రావు వందనసమర్పణ చేశారు.

గుంటూరు రోటరీ క్లబ్బులో బ్యాంకింగ్‌పై గోష్ఠి

గుంటూరు, మార్చి 19

మార్చి 16 న గుంటూరు రోటరీక్లబ్బు తరపున రెడ్‌క్రాస్ హాలులో "పొదుపు, బాంకింగ్" అనే అంశంపై గోష్ఠి జరిగింది.

క్లబ్బు అధ్యక్షులు శ్రీ గురువాడ పుల్లారావు అధ్యక్షత వహించారు. రిజర్వు బ్యాంకి డైరెక్టరు శ్రీ మద్దినేనిదర్శనంగారు స్వాగతోపన్యాసం యిచ్చారు.

పారిశ్రామిక ఫైనాన్సు కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ సత్యపాల్ విరసుకి దేశంలో వాణిజ్యం, పరిశ్రమలు అభివృద్ధి పొందాలంటే బాంకింగ్ పద్ధతి అభివృద్ధి కావాలని చెప్పారు.

యూనియన్ బ్యాంకి ఏజంటు శ్రీ హెచ్. బరోడా బ్యాంకి ఏజంటు శ్రీ బి. కె. వరదరావు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి ఏజంటు శ్రీ యస్. రామస్వామి, పంజాబ్ నేషనల్ బ్యాంకి ఏజంటు శ్రీ యు. ఆర్. కె. మూర్తి ప్రభృతులు గోష్ఠిలో పాల్గొన్నారు.

క్లబ్బు మాజీ అధ్యక్షులు శ్రీ వి. ఉమామహేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

విదేశాల్లో మన చక్కెర ధర కిలో 26 పైసలు

ఈభాగ్యానికిదేశీయచక్కెర ఉత్పత్తిదార్లకు రు. 42 కోట్లు సబ్సిడీ ధారాదత్తం

రాజ్యసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పి. కె. కుమారన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 20

ఈ నెల 15 న రాజ్యసభలో దిగుమతి, ఎగుమతి నవరణ బిల్లుపై జరిగిన చర్చలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పి.కె. కుమారన్ మాట్లాడుతూ, ఢిల్లీలో చక్కెర కిలోగ్రాం రు. 1-55 పైసలకు అమ్ముతూ, విదేశాలలో కారుచౌకగా కిలో 26 పైసలకే అమ్ముతున్నారన్నారనీ. అందువల్ల దేశీయ ఉత్పత్తిదార్లకు సుమారు రు. 42 కోట్లు సబ్సిడీని ప్రభుత్వం చెల్లించిందనీ, కాగా 1961 నుండి 65 వరకు విదేశాల్లో అమ్మిన చక్కెరవల్ల మొత్తం రు. 90 కోట్ల విదేశీ మారకం మాత్రమే మనకు లభ్యమైందనీ తెలియజేశారు,

అయన యింకా స్పష్టంగా తెలియ పరుతూ ఎందుకు నష్టం పెట్టుకోవాలో అర్థంకావడంలేదు. రూపాయి మారక పద్ధతిపై ఆ దేశాలతో వాణిజ్యం చేయవచ్చు, లేదా విదేశాలు, మనకు మధ్య ఏర్పడుతున్న వస్తు మార్పిడి పద్ధతి వంటిదాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. ఆ ఎలాగైన ఏర్పాటు చేసుకోవాలి.

మన ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభ దశలో వుంది. వాగన్లు పరిశ్రమలో 50 శాతం ఖర్చులు తగ్గించిన తర్వాత, రు. 1.60 కోట్ల విలువగల వాగన్లకు మార్కెట్టు లభించిందని రైల్వే మంత్రి చెప్పారు. మనం ఇటీవలనే ఉత్పత్తి ప్రారంభించిన ఇంజనీరింగు వస్తువులకు, ఉక్కు ఉత్పత్తులకు అనేకదేశాల్లో మార్కెట్టు వుంది. మనం ఆ దేశాలతో మార్కెట్టు సంబంధాలు నెలకొల్పుకోవాలి. సరుకు మార్పిడి పద్ధతిపైన రూపాయి మారకం పద్ధతిపైన మనం ఆ దేశాలతో సంబంధాలు నెలకొల్పుకోవాలి.

రు. 43 కోట్లవరకుమాత్రమే దిగుమతులు గాయి. సుమారు రు. 8 కోట్లు ఖర్చుపెట్టి ఎంతో ప్రయత్నం చెయ్యగా రు. 50 కోట్లు వాణిజ్య మొత్తం అస్తవ్యస్తంగా వుండిపోయింది. వారు ఏమి చేస్తున్నారో తెలియకుండా వుంది. అందుకు అవసరమైన ప్రయత్నం చేస్తున్నట్లుకూడా లేదు. ఆర్థికంగా మనలను దెబ్బ తీయాలని వాంఛిస్తున్న సామ్రాజ్యవాదుల ప్రయత్నం నెరవేరింది. సోవియట్ దేశాలు వస్తుమార్పిడి పద్ధతిపైన రూపాయి మారకం పైన మనతో ఎంతవరకు వాణిజ్యం చేస్తున్నాయో, అంతకు మినహా మన వాణిజ్యం అభివృద్ధి పొందినట్లులేదు.

నూనెగింజలకు అంతర్జాతీయ మార్కెట్టులో గిరాకీ వున్న దృష్ట్యా, వాటిని మనం అధికంగా ఉత్పత్తి చెయ్యాలి. కాఫీ, టీ, తదితర సరుకుల్లో మనకు పోటీ ఏర్పడింది. బ్రిటన్, అమెరికాలకి తప్ప, యితర దేశాలకి మన వస్తువుల్ని అమ్మడానికి ప్రయత్నించడం లేదు. వారి ఉత్పత్తుల్ని మనకు అమ్మాలని వారు కోరుకుంటున్నారు. వారు మనకు సప్లయి చేసిన యంత్రాలకు సంబంధించిన విడి భాగాలు 5 శాతమైన మనకు ఎల్లకాలం సప్లయి చేసేట్లు, ఆ విధంగా మనల్ని వారిపై ఆధారపడి వుండేటట్లు ప్రయత్నిస్తున్నారు.

దిగుమతులలో పెరుగుదల

1964 లో కంటె మన ఆహార దిగుమతులు సుమారు రు. 24కోట్లుపెరిగాయి. స్వాతంత్ర్యం వచ్చి 18 సంవత్సరాల తర్వాతయినా మన ఆహార దిగుమతులు పెరిగిపోతూనే వున్నాయి. కరకత్తాలో పరిస్థితి తీవ్రంగా వున్నాయి. కేరళలో 'బంద్' చేయబోతున్నారు. దేశం మొత్తంపైనే ఆహారధాన్యాల సేకరణ, పంపిణీ సక్రమంగాలేదు. దేశంలో ప్రజలోటా ఆహారం కావాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఇందుకు తగిన పథకమూలేదు. కంట్రోలూలేదు. పరిస్థితి అదుపుతప్పి వుంది. ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషను ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని పూర్తిగా చేపట్టాలి. మన చక్కెర ఎగుమతికి బదులు మనం అప్పుడప్పుడు ఎగుమతి చేసుకుంటున్నట్లు నిన్న శ్రీ చంద్రశేఖరుకు చెప్పారు.

మనకి సూచనలిచ్చడం చాలు. మనకి సిద్ధాంతాలు అక్కర్లేదు. వాటిని మనం దిగుమతి చేసుకోనే కూడదు.

మన దేశం అభివృద్ధి పొందడానికి మనం ఆధునిక ఇంజనీరింగ్ సూత్రాలు దిగుమతి చేసుకోవాలి. మనం సోషలిస్టు దేశాలతోను, అనియా. ఆ ప్రజా దేశాలతోను మన వాణిజ్యం వృద్ధి చేసుకోవాలి. సంబంధాలు పెంపొందించుకోవాలి. ఆ దేశాలు తాళిమ్పులను మనం ఎగుమతి చేయవచ్చు. మొత్తం మన ఎగుమతి దిగుమతి వాణిజ్యాన్ని తరిగి సమీక్షించుకోవాలిసి వుంది.

ఎగుమతి దిగుమతి నవరణ బిల్లు మొత్తం మీద బాగుంది. బిల్లు సంవత్సరాలనే ఎక్కువ మతం చెయ్యడం సరిగాలేదు. విదేశీ మారకానికి సంబంధించిన సమస్యను విదేశీ వాణిజ్యాన్ని ఆధారంచేస్తే కాని పరిష్కారం కాదు. ఆ విషయంలో మంత్రి త్వరలో నిర్ణయం చేస్తారని ఆశిస్తున్నాను.

చైనాతో చర్చలు

1963 లో కొలంబో ప్రతిపాదనలు జరిగాయి. వాటి ప్రాతిపదికపైన చైనాతో సంప్రద

రేడియో

బుధవారం మార్చి 23
శక 1888 ★ చైత్ర 2

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, భక్తి రంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలిత సంగీతం; హై. రిలే; 7-30 సంగీత శకలం; 7-45 ఉగాది పాటలు; 8-00 అం. వా, 8-15 హిం. వా; 8-30 హై. వచ; 9-00 ఉగాది కవి సమ్మేళనము; 10-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - 1-00 మహిళా సమాజం హై. రిలే; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ఉగాది బొమ్మరిల్లు పిల్లలకు; 3-00 మహాంధ్ర విభవము హై. రిలే; 4-00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం - 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం - హై. రిలే; 6-00 అం. వా; 6-05 వాద్యబృందం; 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 7-00 తె. వా; 7-15 దీక్ష; హై. రిలే; 7-25 ముఖ్య ప్రకటనలు; 7-30 తెలుగు ప్రసంగం; 7-45 లలిత సంగీతం; 8-00 ధాన్యకటకం; 8-30 చిత్రతరంగిణి; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-30 నాటక సప్తాహం విశ్వనాథ సత్యనారాయణ; 10-30 అం. వా; 10-35 వాతావరణసూచన - జన గణమన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 భక్తి రంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలిత సంగీతం 7-30 వాద్యసంగీతం; 7-45 హసన్‌మహమూద్; 8-00 అం. వా; 8-15 ఉగాది పాటలు; 8-30 వాద్యగోష్ఠి; 9-00 కవి సమ్మేళనం వి. రిలే; 1-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల వి. రిలే; 1-00 మహిళా సమాజం; ఉగాది పాటలు; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి వలె; 2-01 కన్నడ శ్రోతలకు; 2-10 ఉ. వా; 2-20 హసన్ మహమూద్; 2-30 ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము: 3-0• మహాంధ్ర విభవము; 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 వందాంగ శ్రవణం; 6-00 అం. వా; 6-05 ప్రాం; వా. - ఉర్దూ: (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 వ్యవసాయిక విషయాలు వి. రిలే; ధరలు, వాతావరణం; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 ఆంగ్లం; 7-45 భారతీయ కాలమానము; 8-00 నాటిక విజయవాడ రిలే; 8-30 యోజనాబెర్ సురక్ష (హిందీ 8-45 సుగం సంగీత్; 8-50 ఈరోజు స్పార్ట్‌మెంటులో; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 రేడియో నాటిక సప్తాహం వి. రిలే; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన - నేటిభావన జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై)
8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.
42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె. 2-00 వాతావరణ సూచన; 2-01 గానసుధ; 2-30 ప్రసారసమాప్తి. ప్రత్యేకప్రసారము: 3-00 హై. ఎ వలె; 4-00 ప్రసారసమాప్తి.
60.12 మీ. (4990 కిలో సై.)
సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వలె; 9-15 ఆంగ్లం; 9-30 హై. ఎ. వలె; 10-35 వాతావరణ సూచన - నేటి భావనజన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, 7-00 తె. వా; (193.5 మీటర్లపైగూడా) 7-15 గీతమంజరి; 7-30 మద్రాస్ ఎ వలె; 8-00 అం. వా; 8-15 వాసంతి; 8-45 ఆటవిడుపు; 9-45 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 మహిళామండలి; 1-00 పాశ్చాత్య సంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 శ్రీవిద్యావలి శ్రీనివాసకల్యాణము; 3-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60.98 మీ. గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 ప్రాంతీయ కాయిదిగళ్; (193.5 మీటర్లపైగూడా) 6-20 వాతావరణ సూచన; 6-40 వయొలిన్ 7-00 తె. వా; 7-15 చిత్రగానం; 7-30 "ప్రేమిలార్జునీయం" 8-30 వాద్యగోష్ఠి; 8-50 తన రోజు పార్టు మెంటులో; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లం; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

సూపర్నిలో రెండు రోజులపాటు జరిగే జ. యు. జి. యు. సి. పర్సింగ్ కమిటీ సమావేశం నేడు ప్రారంభమయ్యింది.

సర్వే డిపార్టుమెంటు ఉద్యోగుల దుస్థితి

ఆంధ్రప్రదేశ్ సర్వే డిపార్టుమెంటులో దాదాపు నాలుగు వేల మంది సబార్డినేట్ తరగతుల ఉద్యోగులు పని చేయుచున్నారు. శరవేగంతో ప్రపంచము ముందుకు పోతుంటే అరవై శతాబ్దాల వెనుకకు పయనించుచున్నది యీ డిపార్టుమెంటు. అన్నిరకాల విజ్ఞులు వివిధ తరగతుల అధికారులచే జరిపిన తదనంతరము ప్రజలుకూడ తెలియజేయు ఉద్దేశముతో పొలా ప్రస్తుతం కొన్ని ముఖ్య విషయాలను మాత్రము పత్రికా ముఖముగా వ్రాయుట నా బాధ్యతగా భావించుచున్నాను.

1949 జమీందారీ రద్దు చట్టం సమయములో ఈ డిపార్టుమెంటును అత్యధిక సంఖ్యతో విస్తరింపజేయుట జరిగినది. అనపయములో - ఎలాంటి విద్యార్హతలు లేకుండా వివిధరీతులలో రెండు మాసముల నుంచి ఆరుమాసములవరకు ట్రైనింగు మాత్రము ఇచ్చి సంఖ్యను విస్తరింపజేయుట జరిగినది.

ఈ విధంగా డిపార్టుమెంటులో చేర్చుకోబడినవారు ఆంధ్రప్రదేశ్‌లోనివివిధ జిల్లాలకు సంబంధించినవారే గాకుండా మద్రాసు, కేరళ రాష్ట్రాలవారు కూడా వున్నారు.

వీరి విస్తరణకు తగినట్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలో ఎవ్వరైనా ఎవరినైనా బదిలీలు చేయుటకూడా యీ డిపార్టుమెంటుకు అధినేతలకు చాలా స్వల్పవిషయము.

ఎంత సర్వేసు చేసినప్పటికీ ఈ పుస్తకాల జీవితము "దినగండము నూరేళ్ళ ఆయువు"గా తయారైనది. ఒక ప్రక్కన పూర్తికాల ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణిస్తూనే (జీతము కోత) పనిలేనట్టి జీతము ఇచ్చు అనాగరికవిధానము ఈ డిపార్టుమెంటుయొక్క ప్రత్యేకత. ఈ విధానమువలన క్రింది ఉద్యోగిని తన అబద్ధస్తునుగా పుపయోగించుకొనుటకు పై అధికారులకు అవకాశమిచ్చి వీరిమధ్య వైషమ్యాలను రెచ్చగొట్టుటయే గాక దానికన్నా హీనంగా పని చేయించుకొని వీరి హోదాను ఎక్కడ ఆటంకపరచునేమోనని వీరు మాత్రము తమ అసమర్థతను ఒప్పుకొనక తన క్రింది ఉద్యోగులు ఎన్ని అబద్ధములు పడినప్పటికీ సహించగలుగ క్షమార్హతదర్పముపీకివేయునది జీతాలు

ప్రపంచము శరవేగంతో పయనించుచున్న యీ సమయములో యీ ప్రణాళికాయుగంలోవీప్రణాళికాఅమలుజరగాలన్నాప్రభుత్వానికిముఖ్యంగా ఈ డిపార్టుమెంటుయొక్క ఆవశ్యకత అత్యవసరమై యున్నది. అందువలన ఈ అయిదు సంవత్సరాలలో అనేక బదిలీలను అధీనస్థవద్దనుంచి చిన్న ఉద్యోగుల వరకు గురిగాక తప్పలేదు, అందువలన యిబ్బందులనిన అధికారుల పుచ్చుకొనవలసిన చిన్న ఉద్యోగులు అమోమయ పరిస్థితులలోపడి ఈరోజువరకు తమకు న్యాయసమ్మతంగా రావలసిన డబ్బును పొందలేక పోవుచున్నారు. జీతాలను ఎలా ఫిక్స్ చేయాలో తెలువవలసినదిగా అధీనస్థులు. తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించవలసినదిగా క్రింది పుద్యోగులు, మరొక ప్రక్కన తమ సభ్యులు అత్యధిక సష్టానికి గురిఅగుచున్నారు. కనుక వారికి యివ్వవలసిన బకాయిలను వెంటనే యివ్వవలసినదిగా రాష్ట్ర సంఘము వారు ఈ డిపార్టుమెంటు డైరెక్టరు వారికి అనేక పర్యాయములు తెలియజేయుట జరిగినది. కాని యింత వరకు ఫలితము మాత్రము శూన్యము. జీవితానవసర వస్తువులు ధరలు చుక్కలందుకే ఈ రోజులలో వందలు వేల రూపాయలు బకాయిలను చెల్లించకుండుట వలన ఈ పుద్యోగులు అనేక యిబ్బందులకు గురిఅగుచేగాక తమ భార్యతలను సక్రమంగా నిర్వహించలేని దుస్థితికి గురికావలసి వచ్చుచున్నది.

ఘూలిగే సక్కపై ...

ఈ పరిస్థితులిలా వుండగా 6-4-64 వ తేదీ నుంచి "ఆంధ్రప్రదేశ్ సర్వే అండ్ లాండ్ రికార్డుస్ డిపార్టుమెంటుస్పెషల్‌రూల్సు పేరుతో కొన్నినిబంధనలుప్రభుత్వముచాట అమోదించి 7-5-64 వ తేదీన గెజట్‌లో జి. ఓ: ఎం. యస్. నెం 601 ముద్రించి బడినది. దీని ప్రకారము ఆయా పుద్యోగులకు సంబంధించిన పరీక్షలలో ఉత్తీర్ణత లగుటయే గాక కనీసము మెట్రిక్ ప్యాస్‌కానిదో వారి జీవితకాల మంతయు తాత్కాలిక పుద్యోగిగా పరిగణింప బడుతారు. ఈ జి. వో. అమలులోనికి వచ్చిన తర్వాత చేర్చుకొనే వారినే గాక అంతకుపూర్వము 10 సంవత్సరాలకు పైగా పని చేయుచున్న వారిని డిపార్టుమెంటులో చేర్చుకొన్నేటప్పుడు పని నిబంధన లేకుండా చేర్చుకొని యిప్పుడు ప్రతివారు మెట్రిక్ ప్యాస్ కావాలనే నిబంధన ఎంత వరకూ సమంజసమో మానవతా దృష్టితో ఆలోచింపగల ప్రతివారు అర్థము చేసుకోగలరు. అంతేగాక విద్యార్హత తవున్నవీల్దులోపని చేసేపుద్యోగిఆఫీసు గుమస్తాగాపని చేయుటకు అవకాశాన్ని కలుగజేయకుండా ఆఫీసులో పని చేయు గుమస్తా తన అవకాశాన్ని పురస్కరించుకొని వివిధ పరీక్షలలో పుత్తీర్ణుడై, కష్టతరమైన క్రింది పుద్యోగములు చేయ సక్కరలేకుండా ఒకే సారి పై అధికారి కాగల అవకాశాన్ని పొందుటకు వీలు కలిగించాడు. ఇలా ఒకే డిపార్టుమెంటులో పని చేయుచున్న రెండు తరగతుల ఉద్యోగులకు పోటీలు పెట్టు రుటిలు నీతి ఉపయోగించబడినది. ఈ రుటిలనీతి కొంతమంది వ్యక్తుల స్వప్రయోజనాలకు ఉపయోగపడుచున్నది.

పైఅధికారుల అధికారదర్పం

అంతేగాక అదే వ్యక్తులు ఈ డిపార్టుమెంటు మొత్తము తమ చెప్పుచేతలలోనే ఎల్లకాలము వుంటుందనియు తాము ఏది చెపితే అదే వేదవాక్కుగా ప్రభుత్వముఅమోదించక తప్పదనియు నగ్నంగా చెప్పుతూ క్రింది ఉద్యోగులను బెదరించుట కూడ జరుగుచున్నది. పై జీ. వో. వలన అత్యధిక భాగము పుద్యోగులు తాత్కాలికంగా పుండుటయేగాక ఇంక్రిమెంట్లుకూడ పొందలేరు. రాష్ట్ర పుద్యోగుల బక్క కార్యాచరణ సమితి ఒత్తిడి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వమువారు 1-6-65 నుంచి కడుపు భత్యాన్ని పెంచుటూ, పెంచేదానిలో కొన్ని తెగలకు విభజించుట జరిగినది. ఆ తెగలలో ఈ డిపార్టుమెంటుకు సంబంధించి అతితక్కువ ఉద్యోగి మూల వేతనంపై జీ. వో పుణ్యమా అంటూ రు 88/-పద్ధ అగిపోతుంది. అందువలన ఒకే ఒక యింక్రిమెంటు తేడాతో రు 90/- మూలవేతనమునల పుద్యోగిపొందే రు 15/-ల కడుపు భత్యం పొందక, రు 8/- మాత్రమే పొందుచూ ప్రతినెల రు 7/-లనష్టానికిబిక్కచచ్చిన పుద్యోగులు గురియగుచున్నారు. ఇట్లు అత్యధిక సంఖ్యలో పున్న చిన్నపుద్యోగులు నిరాశా నిస్పృహలతో దారపడుచూ జీవితాన్ని గడుపుచున్నారు. ఈపరిస్థితి ఆ డిపార్టుమెంటు ప్రధానధిక్కారమనాని, ప్రభుత్వానికి గానీ జేపకరంగాదు.

కాకులను కొట్టి గ్రద్దలకు ...

ఈ డిపార్టుమెంటువారు 15-4-61 లో తయారు చేసిన రెక్కల ప్రకారం చిన్న పుద్యోగుల నుంచి జీతము కోతపలనగానీ, సాంకేతిక లోపాల వలన కాల నిర్ణయము లేని నిబంధనల హద్దు వలన జరిగే మార్పులకూ లోపాలకూ వసూలు చేసే రికవరీలవలనగానీ ప్రతి సంవత్సరము 7 నుండి 8 లక్షల రూ. ల వరకూ నిల్వ వుంటున్నట్లు ప్రభుత్వమువారికి తెలియజేయబడినది. ఈ విధంగా చిన్న పుద్యోగులను సష్టాన్ని కలుగజేయుట ప్రతివారూ గమనించవలసియున్నది.

దాదాపు 500 మందికి రిక్రూటిమెంటా ?

గత సంవత్సరములో దాదాపు 500 మంది హెచ్. యస్. సి, యస్. యస్. యల్. సి, మెట్రిక్ ప్యాస్ అయినవారిని నెలకు రు. 50 లు స్టయిపెండు చెల్లించి 4 నెలలు ట్రైనింగులో డిపార్టుమెంటులో చేర్చుకొనుటకు జరిగినది. 1-4-66 నుండిఈ చేర్చుకొనబడినవారంతా పంపివేయుటకరని పార్టీ ఆఫీసర్లు చెప్పుచున్నారు. అంతేగాక కొంతమందికి అర్హతకూడ తయారగుచున్నట్లు తెలియుచున్నది. అంధనాలేకుండా డిపార్టుమెంటులో చేర్చుకొని సంవత్సర కాలము వారిని మరొక ఉద్యోగము చూసుకొనే అవకాశాన్ని చెడగొట్టుటేగాక దాదాపు లక్ష రూపాయల ప్రభుత్వ ధనాన్ని వినియోగపర్చుట జరిగినది. కనుక వారికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆలోచించి వారి సేవలను ప్రభుత్వ పనులకు ఉపయోగించుకొనుట సమంజసము.

చెయిన్‌మన్‌ల దుస్థితి

ఈ డిపార్టుమెంటులో మరొక దురదృష్ట మేమంటే సుమారు 15 వందలమంది చెయిన్ మన్‌లనే పేరుతో ఈ డిపార్టుమెంటుకు ప్రధాన కర్తవ్యమైన గొలుసులాగే కార్యక్రమానికి, అయా అధీనస్థవద్ద అధీన పనిచేయుటకున్నూ, పూర్తికాలం ప్రభుత్వ పుద్యోగులుగా పనిచేయుచున్నారు. నాగార్జున సాగర్‌ల్యాండ్ ఎక్విజిషన్ కార్యక్రమము నుండి దాదాపు 400 మంది డిప్యూటీ సర్వేయర్లను పార్టీలకు బదిలీ చేయుటవలన వారికవద్ద పనిచేయు 800 మంది చెయిన్ మన్‌లు నిరుద్యోగులగుచున్నారు. అంతేగాక సర్వేపార్టీలు ఏర్పడిన దగ్గరనుంచి ఈ డిపార్టుమెంటునే నమ్ముకొని భవిష్యత్తులో ప్యూనులు కాగల అవకాశముంటుందని తమ యౌవన్నత్తిని వినియోగించి 5 నుంచి 10 సంవత్సరముల సర్వీసుచేసినప్పటికీ వారికి ప్యూనులుగా అయ్యే అవకాశము లేకపోగా గత పేకమిటీలలో సిఫార్సు చేయబడిన అనవసు జీతభత్యాలను వీరు పొందలేకపోవుచున్నారు.

వీరిబదిలీలకు కనీసము టి.ఎ. కూడయివ్వకపోగా వీరిప్రక్కనే వీరితోపాటు పనిచేయుచున్న ప్యూన్‌తో సహానడుగా అన్ని సదుపాయాలు కలుగజేయవలసి యుండగా పెరుగుతున్న ధరల దృష్ట్యా గతమారు పర్యాయములు పెంచబడిన అదనపు కరువుభత్యాన్ని వీరికి చెల్లించ జేయుకపోవుట చాల విచారకరమైన విషయము. వీరిలో అత్యధికులు భార్యా పిల్లలతో నెలలో అత్యధిక భాగము పస్తులకు గురికావలసి వచ్చుచున్నది. కాబట్టి ప్రభుత్వమువారు ప్రత్యేక శ్రద్ధవహించి వీరికి తగున్యాయము కలుగజేయుట అవసరము.

కాబట్టి పై విషయాలను ప్రభుత్వానికి నేతలు ప్రజాప్రతినిధులు జాగ్రత్తగా ఆలోచించి అత్యధిక నష్టానికి గురియగుచున్న వేల సంఖ్యలోవున్న ఈ చిన్న పుద్యోగుల సమస్యల సత్వర పరిష్కారము కొరకు సహాయపడవలసినదిగా కోరుచున్నాను.

ఉగాదినాడు కవి సమ్మేళనం

విజయవాడ రేడియో స్టేషన్‌లో

విజయవాడ, మార్చి 17

మార్చి 23 బుధవారం ఉగాది సందర్భంగా ఆకాశవాణి విజయవాడ స్టేషను వారు ఉదయం గం. 9 లకు కవి సమ్మేళనం ఏర్పరచారు.

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ లధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కవి సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ రాయప్రోలు సుబ్బారావు, శ్రీ గుర్రం జాషువా, శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, శ్రీ ఆంధ్ర శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు, శ్రీ డి. బాలగంగాధరతిలక్, శ్రీ సి.వి.సుబ్బన్న శతావధాని, శ్రీపతి నాయని కృష్ణకుమారి, శ్రీ కుందుర్తి ఆంజనేయులు, శ్రీ విద్వాన్ విశ్వం సమ్మేళన సభలో పాల్గొంటారు.

మధ్యాహ్నం గం. 2.00 లకు పిల్లల కార్యక్రమం కలదు.

మధ్యాహ్నం గం. 3-00 లకు హైదరాబాద్‌నుండి 'మహాంధ్రవైభవం' రిలేచేస్తారు.

నాటకవారోత్సవం

ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ స్టేషన్లనుండి. మార్చి 29 నుండి 27 వరకు జరుపనున్న నాటకవారోత్సవ సందర్భంగా తెలుగు నాటకాలు ప్రసారం చేస్తారు.

మార్చి 23 రాత్రి గం. 9-30 లకు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి 'జగన్నాథ' 25 న రాత్రి 9-30 కి శ్రీ జి. వి. సుబ్బారావు గారి 'ఖిల్జీ రాజ్యపతనం' ప్రసారం చెయ్యబడతాయి: శ్రీ బందా కనకలింగేశ్వరరావు నిర్మాతగా పనిచేస్తారు.

మార్చి 27 న మధ్యాహ్నం గం. 3 లకు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు. 'జీవ గడ్డ' మార్చి 27 న రాత్రి గం. 7-30 లకు శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారి 'నందనార్' ప్రసారం చెయ్యబడుతాయి.

హైదరాబాద్‌నుండి మార్చి 24 న రాత్రి గం. 9-30 లకు. 26 న రాత్రి గం. 7-30 లకు, 28 న రాత్రి గం. 9-30 లకు మూడు నాటకాలు ప్రసారం చెయ్యబడతాయి.

థాయిలాండ్‌తో భారతదేశం వ్యాపారం చేయడంలేదని అధికార ప్రతినిధి ఒకరు న్యూఢిల్లీలో తెలియచేశారు.

చట్టవిరుద్ధమైన సరెండర్లరద్దు

ప్రభుత్వానికి శ్రీకాకుళంజిల్లా ఉపాధ్యాయ సంఘ విజ్ఞప్తి

శ్రీకాకుళం, మార్చి 18

చట్టవిరుద్ధంగా సరెండర్లు చేయబడుతున్నసమితులపై తగిన చర్య తీసుకోవలసిన, జరిగిన సరెండర్లను రద్దుచేసి ఉపాధ్యాయులను యథాస్థానాలకు బదిలీచేయాలనికోరుతూ శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

సంయుక్త కార్యావరణసమితి నిర్ణయించినట్లు మార్చి 28 న మూకుమ్మడి శెలవుల కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈకార్యక్రమాన్ని యితర ఉద్యోగస్థులలో కలిసి జయప్రదంచేయవలసినదిగాజిల్లాలోని పేలాది ఉపాధ్యాయులకు కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

శ్రీకాకుళంజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ విస్తృత సమావేశము సంఘ అధ్యక్షులు శ్రీ ఎం. రామలింగస్వామి గారి అధ్యక్షతను మార్చి 5, 6 తేదీలలో రాజాం ఎలిమెంటరీ పాఠశాలలో జరిగింది. కార్యకర్తల రిపోర్టుల తర్వాత జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మార్పు దాలకృష్ణమ్మగారు నివేదికప్రవేశపెట్టారు. చర్చించిన తర్వాత ఏకగ్రీవంగా దానిని ఆమోదింపబడినది.

సహాయ కార్యదర్శి శ్రీ పి. నాగభూషణరావుగారిచే చిత్తుతీర్మానాలు ప్రవేశపెట్టబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

నిస్సార్థ ప్రజా సేవకులు, కాకలు తీరిన వృద్ధులు, జాతీయోద్యమ నాయకులు జిల్లాలో ప్రముఖ వైద్య ఉద్యమ నిర్మాత సర్దార్ హర్చు పద్మనాభంగారు సంక్రాంతి వంకగా నాడు మరణించి నందుకు కార్యవర్గం విచారం తెలిపింది. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి తన సంతాప సానుభూతులను వ్యక్తం చేసింది.

విద్యాబోర్డులు

పంచాయతీరాజ్ పాలనసుండి సెకండరీ ప్రాథమిక పాఠశాలలను వెంటనే తప్పించి బట్టబయలైన ఎక్యుకేషనల్ బోర్డుల యాజమాన్యం క్రిందకు తీసుకరావాలని కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది, ఈ ఎడ్యుకేషన్ బోర్డులలో ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు సమాన ప్రాతినిధ్యంపై ఉండునట్లుగా నిర్మించాలని, కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రిక్రూటిమెంటు

1966-67 సంవత్సరంలో సెకండరీ పాఠశాలలు, హయర్ ఎలిమెంటరీ పాఠశాలలు సీనియర్ బేసిక్ పాఠశాలల్లోయున్న 3 వ ఫారము, 8 వ తరగతి, 8 వ గ్రేడులు రద్దు అగు పరిస్థితులలో, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులెప్పిటునూ, నిరుద్యోగులనగు గురి కాకుండా, తగు చర్యలు తీసుకోవలసిన కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

పెన్షన్

ఏంటిసిపేటరీ పెన్షన్‌కొరకు ఉపాధ్యాయులు పంపుచున్న దరఖాస్తులను సత్వరమే పరిశీలనచేసి పెన్షన్ మంజూరు చేయాల్సినదిగా జిల్లా విద్యాధికారిని కోరింది.

జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జనవరి, ఫిబ్రవరి నెలల జీతాలు బట్వాడా కాబడనందున ఆ ఉపాధ్యాయులు ఈ కాటకం దినాలలో సమస్యలు పడుతున్నారు. కాన వారి జీతాలు సత్వరమే బట్వాడా చేయవలసినదిగా కార్యవర్గం జిల్లా విద్యాధికారిని కోరినది.

కొండప్రాంతాల టీచర్లు

జిల్లాలోని ఏజన్సీ, మెట్టు ఉద్యాన ప్రాంతాలలో నున్న గ్రామాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు పనిచేయుచున్న గ్రామాల్లో సింగిల్ టీచర్లకు యిండ్లులేక నగ్నమైన నరకాన్ని అనుభవించు చున్నారు. అట్టి ప్రాంతాలలో సమితివారు ఉపాధ్యాయులకు క్వార్టర్సును, పాఠశాలలను కట్టి విద్యాభివృద్ధికి తోడ్పడవలసిని సమితులు హామేజమెంట్లను, ప్రభుత్వమును కార్యవర్గం కోరింది.

1966 జూన్ నెలాఖరుకు, రాజమండ్రి కాన్ఫిల్ నిర్ణయానుసారము, ప్రాథమిక సభ్యత్వము రు. 1-00 చొప్పున పూర్తి చేయాలని జిల్లాలోని సమితి పట్టణ సంఘాలను కోరుచూ తీర్మానించినది.

జిల్లా ఉద్యమ నిర్వహణ ఖర్చులు మొదుగుచున్నందున జిల్లాలోని యావన్మంది ఉపాధ్యాయులు జనరల్ ఫండును సత్వరమే చెల్లించి సంఘ అర్థిక పరిపుష్టికి అండదండ లందజేయవలసినదిగా కార్యవర్గం కోరింది.

శ్రీ ఆర్. చిన్నం నాయుడుగారి ఉద్యోగ భద్రతకొరకు జిల్లాసంఘంపక్షాన హైకోర్టులో రిట్ వేసిన దృష్ట్యా, జిల్లాలోని యావన్మంది ఉపాధ్యాయులు ఉదారంగా విరాళాలిచ్చి తోడ్పడ గోరారు.

ఏ ఏండ్లకుపైగా సర్వీసు కల్గిన ఉపాధ్యాయులను సలుగురిని పాలకొండ సమితిలో డిటాచ్‌చేయటం అన్యాయమని వారి సర్వీసును కంటిన్యూచేస్తూ, అక్కడ వెంటనే జారీ చేయాలని పాలకొండ సమితి బి. డి. ఒ. కు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

కోరుకొండ రేంద్రోపాధ్యాయ సంఘ సమావేశం

రాజమండ్రి, మార్చి 20

కోరుకొండ సమితిలోని రేంద్రోపాధ్యాయ సంఘ సమావేశం ఇటీవల కోరుకొండలో జరిగినది, సెంటరు కార్యదర్శి శ్రీ జి. వెంకటాచార్యులు అధ్యక్షత వహించారు.

జిల్లా ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు శ్రీ గొడవర్తి శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీ రెడ్డి అప్పలస్వామి, కార్యదర్శి శ్రీ హరిశ్చంద్రపాత్రి వీరభద్రరావు: పిఠాపురం సమితి యూనియన్ కార్యదర్శి శ్రీ జి. వి. శేషగిరి ప్రభృతులు సభలో పాల్గొని జిల్లా యూనియన్ కృషిని వివరించారు.

ఇటీవల ప్రభుత్వమువారు నిర్ణయించిన స్లాబ్సు ద్వారా సరుకులను సరఫరా చేయుట కష్టసాధ్యమేగాక అర్థికమైన అనవసరి ఖర్చులు కాగలవనీ, దానికి ప్రత్యామ్నాయముగా ప్రభుత్వమువారు పునః పరిశీలించి కరువు భత్యమును నిర్ణయించుట అవసరమని యూనియన్ తరపున విజ్ఞప్తి గావించారు.

సమితి స్థానంలో ఉపాధ్యాయులకు కంటిజెన్సీ హెచ్చించాలని బాబాకోరారు.

సమితి డిప్యూటీ ఇనస్పెక్టరు శ్రీ పి. వేంకటరత్నం పాఠశాలల నిర్వహణ విషయములను మమ్మటించి సమితులలో త్వరలో కంటీ వేజెన్సీల హెచ్చు గావించుటకు ప్రయత్నములు జరుగుచున్నవని వివరించారు.

(వి. వి.)

పని నిలుపదలకు 2500 మందిచే సెలవు దరఖాస్తులు

భీమవరం తాలూకా ఉద్యోగుల సన్నాహం

భీమవరం, మార్చి 19

భీమవరం తాలూకాలో ఎస్. జి. వో లు ఉపాధ్యాయులు, నార్మల్ తరగతి ఉద్యోగులు మున్సిపల్ ఉద్యోగులు కలిసి 2500 మంత కాలతో 23 వ తేదీన పని నిలుపుదల ఉద్యమంలో పాల్గొనుటకుగాను తెంపురకార్డులపై సంతకాలు పెట్టు కార్యక్రమంపూర్తి చేసినారు.

యావన్మంది, ఉద్యోగులు ధైర్యంగా ముందుకువచ్చి పాల్గొంటున్నారు.

'పని నిలుపుదల'లో మున్సిపల్ పనివారు పాల్గొనండి

గుంటూరు, మార్చి 19

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పంచాయతీ పర్మనెంట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కాతు నాగయ్యగారిలా ప్రకటిస్తున్నారు:

"మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వంతో సమానంగా తమ పుస్కోగులకు ఘనోపాకారి కరువుభత్యం పెంపుదలను ప్రకటించాయి.

ఇదేవిధంగా మన రాష్ట్రంలోని ప్రభుత్వశాఖల పరిశ్రమలలో పనిచేయు ఉద్యోగస్థులకు కూడా వర్తింపచేయాలని కోరినప్పటికీ ప్రభుత్వం ఈ నాటికి ఈ న్యాయమైన కోరికను మన్నింపనందువల్ల, ప్రభుత్వశాఖల, పరిశ్రమలలోని పనివారు మార్చి 23 న "పని నిలుపుదల" చేయనున్నారు.

ఈ సమ్మెలో రాష్ట్రంలోని యస్. జి. టీ. లతోపాటు, అర్. టి. సి. వి ద్యుచ్ఛక్తి, పి. డబ్లు. డి. వాటరు వర్క్సు, హైవేస్, ప్రెస్, వైద్య పుస్కోగులు, మునిసిపల్ పంచాయతీ మొదలగు సంఘాల కార్మికులు యిందులో పాల్గొన నున్నారు.

కరువుభత్యం పెంపుదల, ధరలను అదుపులో పెట్టడం మొదలగు సమస్యలు మన కార్మికులకు కూడా నిత్యజీవితానికి సంబంధించియున్నవి.

కనుక ఈ సమ్మెకో ప్రదేశ్‌లోని మునిసిపాలిటీలలోనూ,పంచాయతీలలోనూ పనిచేయు కార్మికులందరూ పాల్గొనాలనీ, దీనికి కావలసిన సన్నాహాలను చేయాలనీకోరుచున్నాను."

విస్సాకోడేరు సమితి ఉపాధ్యాయుల నిర్ణయం

భీమవరం, మార్చి 19

పశ్చిమగోదావరిజిల్లా విస్సాకోడేరు పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయ మహాసభ మార్చి 12 న వెల్కరంటాకీస్‌లో జరిగింది.

శ్రీ కొత్తపల్లి సూరపరాజుగారి అధ్యక్షతను సభ్యులు సమావేశమై శ్రీ సింగంశెట్టి సుబ్బరాజుగారిని అధ్యక్షులుగను, శ్రీ గొట్టిముక్కల లింగరాజుగారిని ఉపాధ్యక్షులుగను, శ్రీ పెనుమాక జాన్‌బనియన్‌గారిని కార్యదర్శిగను, శ్రీ సి. హెచ్. ఆదినారాయణగారిని సహ

భారత - చైనాల మధ్య ఉద్రిక్తత

కొనసాగుతున్నందుకు ఆఫ్రికా - ఆసియా సంఘీభావ సమితి మహాసభ ఆందోళన

అలహాబాదు, మార్చి 20

భారత - చైనాలమధ్య ఉద్రిక్తత కొనసాగుతున్నందుకు ఆఫ్రికా - ఆసియా సంఘీభావ సమితి మహాసభ ఆందోళనను వ్యక్తం చేసింది.

ఈ విధంగా ఉద్రిక్తత కొనసాగటం ఆఫ్రికా - ఆసియా సంఘీభావానికి దెబ్బ అనికూడ ఆ మహాసభ పేర్కొన్నది.

చైనా కొలంబో ప్రతిపాదనలను అంగీకరించనందుకు సభ తన విచారాన్ని వ్యక్తం చేసింది.

శాంతిరక్షణకు పూర్తి సరాయుధీకరణ జరగాలని మహాసభ తీర్మానం చేసింది.

వివిధ దేశాల మధ్యనున్న సైనిక ఒప్పందాలను మరో తీర్మానంలో ఖండించింది. ఈ విధమైన వత్తిడులను అంతమొందించడానికి చర్చలు తీసుకోవాలని ఆ తీర్మానంలో తెలిపింది.

ఆఫ్రికా - ఆసియా దేశాలు తమమన్న బేధాభిప్రాయాలనుపరిష్కరించుకొనగలవనే విశ్వాసాన్ని తాష్కెంటు ఒప్పందం నిరూపించిందని సభ పేర్కొన్నది.

కళ్ళు, సాహిత్య ప్రచురణల ద్వారా ఆఫ్రికా - ఆసియా దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవాలని మహాసభ నొక్కి చెప్పింది.

వియత్నాం, దక్షిణ కొరియా, దక్షిణ ఆఫ్రికా, ఇతర ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల పరిస్థితులపై మహాసభ తీర్మానాలు చేసింది.

సైగాన్ ప్రభుత్వ గస్తీ స్థావరం తుడిచివేత

సైగాన్, మార్చి 20

వియత్నాంలో గెరిల్లాలు దాడిచేసి నిన్న సైగాన్ ప్రభుత్వ అధీనంలోని ఒక గస్తీ స్థావరాన్ని ధ్వంసపరచివున్నారు. ఈ సంఘర్షణలో తమకు భారీ నష్టమే జరిగిందని సైగాన్ అధికారులు నేడు అంగీకరించారు.

ఈ దాడి మధ్య వియత్నాం ప్రాంతంలో నిన్న అర్ధరాత్రి తరువాత జరిగింది.

అక్కడ మిగిలిన సైగాన్ సైనికులను ఈ రోజు తెల్లవారు జామున హెలికాప్టర్ల సాయంతో బయటకు తరలించారు.

ఈ దాడి జరిగిన ప్రదేశం సైగాన్‌కు వాయవ్యోత్తరంగా 10 మైళ్ళ దూరంలో వుంది.

ఈ ప్రాంతంలో ఒక వెయ్యిమంది గెరిల్లాలను తాము చుట్టివేసినట్లు గత నెల మొదట్లో అమెరికన్లు చెప్పుకున్నారు.

నిన్నటి దాడిలో తమ సైనికులు కొందరు చనిపోవడం మాత్రం అమెరికన్ సైనికవర్గాలవారు సంతృప్తి చెందుతున్నారు.

లావోస్, ఉత్తర వియత్నాం మధ్యనున్న ఒక పెద్ద రహదారిమీద నిన్న అమెరికన్ విమానాలు దాంబులు వేశాయి. ఉత్తర వియత్నాం సుందర దక్షిణ ప్రాంతంలోకి అయుధాలూ, సాయుధులూ పంపబడుతున్న మార్గం అదేనని తమకు సమ్మకంగా తెలుసునని అమెరికన్ వర్గాలు చెబుతున్నవి.

కృష్ణాజిల్లా పాత్రికేయుల పర్యటన

కర్నూలుజిల్లాలో

విజయవాడ, మార్చి 20

కృష్ణాజిల్లా పాత్రికేయులు కర్నూలు జిల్లాలో ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనకు ఈనెల 15 వ తేదీనుండి 19 వ తేదీవరకు పర్యటన జరిపారు. పౌరసంబంధాల శాఖవారు వివిధ జిల్లాల మధ్య పరస్పరం ఏర్పాటు చేస్తున్న పరిశీలన కార్యక్రమాలలో భాగంగా ఈ పర్యటన జరిగింది. ఈ పాత్రికేయుల బృందంలో త్రియయులు పరకాల పట్టాభిరామారావు (సహోదయసంపాదకులు విశాలాంధ్ర విజయవాడ) శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి (హిందూ విలేకరి, విజయవాడ) శ్రీ ఎస్. రామారావు (పత్రికా మెయిల్, పర్కూర్ రానికల్ విలేకరి విజయవాడ) శ్రీ దామరాజు పట్టాభిరామారావు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ విలేకరి బందరు) శ్రీ విడియాల చంద్రశేఖరరావు (ఆంధ్రజ్యోతి విలేకరి బందరు) శ్రీ కంచి వానిదేవరావు (సంపాదకులు "చూచాయ" బందరు) గా వున్నారు. సమాచారశాఖ తరపున అసిస్టెంట్ డైరెక్టరు ఇంజనీయరు శ్రీ రామ్మోహనరావు పర్యటనకు అధ్యక్షత వహించారు. వీరు కర్నూలు జిల్లాలోని వివిధ పంచాయతీ సమితులను, అడవి ఎమ్యుగూడు, సంధ్యాల, పట్టణాలలోని పరిశ్రమలను, శ్రీ శైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని సందర్శించారు.

కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగి శ్రీ దొరస్వామిరెడ్డి బృందం వెంట ఉన్నారు. కర్నూలు పట్టణ పాత్రికేయులు కృష్ణాజిల్లా పాత్రికేయుల గౌరవార్థం విందుచేశారు.

త్రిచూర్ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ అరెస్టు

త్రిచూర్, మార్చి 19

త్రిచూరు 10 మైళ్ళదూరంలో దుర్వాడు మన్న మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సి. యు. మూర్తిని పోలీసు అరెస్టు చేశారు.

కమ్యూనిస్టు పాత్రికేయుల వేట

ఇండొనీషియా సైనిక ప్రభుత్వం ఉత్తరువు

సింగపూర్, మార్చి 20

ఇండొనీషియా వ్రచారంగంలో కమ్యూనిస్టు పత్రికారైనా మిగిలివున్నారేమో జాగ్రత్తగా పరిశీలించి, వారిని యీడిచేయ వలసిందిగా ఇండొనీషియా సైనిక సమాచారశాఖ మంత్రి బ్రిగేడియర్ జనరల్ ఇబ్రాహిమ్‌ను నేడు జకార్తా పాత్రికేయ సంఘానికి హుకుం జారీచేశారు.

ఈ ఉత్తరువును జకార్తారేడియో నేడు ప్రసారం చేసింది.

సుబాంద్రియోతోసహా 15 మంది మంత్రులను నిర్బంధంలో పెట్టినందుకు జకార్తా పాత్రికేయుల సంఘం సుహార్తోను అభినందిస్తూ యీరోజు ఒక ప్రకటన చేసింది.

పంచాయతీ రాజ్ పద్దుకు శాసనసభ ఆమోదం

హైద్రాబాద్, మార్చి 20

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యగారు చర్చకు సమాధానం యిచ్చిన అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఈ రోజు పంచాయితీ రాజ్ పద్దును ఆమోదించింది.

వ్యవస్థ అమల్లో లోపాలుంటే వాటిని సరిదిద్దుకోవాలే తప్ప అసలు ఆ వ్యవస్థనే రద్దుచేయాలనడం సరికాదు. అని మంత్రి తమ సమాధాన ప్రసంగంలో చెప్పారు.

భారతకు సైనిక సరాఫరాలపై బ్రిటన్ నిషేధం తొలగింపు

న్యూఢిల్లీ, మార్చి 21

భారతదేశానికి సైనిక సామాగ్రిని సరఫరా చేయకూడదని బ్రిటన్ తానువిధించిన నిషేధాన్ని తొలగించిందని రక్షణ ఉత్పత్తులశాఖసహాయ మంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ నిషేధాన్ని తొలగించినట్లు బ్రిటిష్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియచేశారన్నారు. ప్రజాస్వామికరంగాని సైనికసామాగ్రి సరఫరాలను తిరిగి ప్రారంభించడానికి అమెరికా ప్రభుత్వం తన సంసిద్ధతను తెలియచేసిందని అన్నారు.

భారతదేశానికి సైనిక సామాగ్రిని సరఫరా చేయడానికి పశ్చిమ రాజ్యాలు విధించిన ఆంక్షలను అవి తొలగించాయా? యుద్ధ సామాగ్రి దిగుమతిలో అమెరికా చైనీస్సులు మంజూరు చేయడం ప్రారంభమైందా? అని శ్రీ మదులిహమాదీ మరో 23 మంది అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ థామస్ పై విధంగా చెప్పారు.

రెండవ ప్రశ్నకు 'ప్రజాప్రజాతంత్ర దృష్ట్యా' తాను సమాధానం ఇవ్వదలచడం లేదన్నారు. అయుధ సరఫరాలను తిరిగి ప్రారంభించమని కోరే విషయంలో భారత ప్రభుత్వం లాబీకారుల్లు అయా ప్రభుత్వాలను విజ్ఞప్తి చేసిందన్నారు.

ఈ విషయం భారత దేశానికి అత్యంత ప్రధానమైనదని అయితే సరఫరాల ఈ విషయంలో అదేవారు రాజకీయ తదితర ఇబ్బందులు పుంపబడ్డాయనీ, ఈ విషయాన్ని పునః ఆలోచించాలనీ అన్నారు.

శ్రీ మదులిహమాదీ: దురాక్రమణదారునూ దురాక్రమణకు గురైన దేశాన్ని ఒకే గాటన కట్టరాదని భారత ప్రభుత్వం ఆదేశాలను స్పష్టీకరించిందా? ప్రజాస్వామ్యరక్షణకంటూ తాను పాకిస్తాన్‌కు అందించిన అయుధాలను అది ప్రపంచంలో అత్యంత గొప్ప ప్రజాస్వామ్యదేశంపై ఉపయోగించిన తీరును భారత ప్రభుత్వం అయా ప్రభుత్వాల దృష్టికి తెచ్చిందా?

మంత్రి: గౌరవనీయ సభ్యుడి అభిప్రాయంలో దేశం మొత్తం ఏకీభవిస్తుంది. ఈ విషయాన్ని అయా దేశాల దృష్టికి మేము తప్పనిసరిగా తీసుకు వచ్చాము.

సికింద్రాబాద్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఇమ్తియాజ్ హుస్సేన్‌ఖాన్ మార్చి 18 న హృద్రోగంవల్ల మృతిచెందారు. ఈ దుఃఖ ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్‌హుస్సేన్ మేనల్లుడు

ఐవరీకోస్టు సరిహద్దు దిశగా గినీ సేనల పురోగమనం

డాకర్, మార్చి 21

గినీ సైనిక బలగాలు ఐవరీ కోస్టు సరిహద్దు దిశగా పురోగమించాయని నిన్న రాత్రి ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ఈ సైనిక బలగాలు అండగా దారిసైనిక పరికరాలుకూడా ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

అంతకుముందు ఐవరీకోస్టు సమీపంలో గినీ సేనలు మోహరించి వున్నాయన్నవార్తలను వీరు ధృవీకరించారు.

గినీ, ఘనా దేశాల మధ్య ఐవరీకోస్టు వుంది. ఘనా సైనిక ప్రభుత్వాన్ని సైనిక బలంతో అణచడానికి గినీ తన కృత నిశ్చయాన్ని ప్రకటించివున్నవిషయం పాఠకులకు విదితమే.

న్యూయార్క్ టైమ్స్ భారత అనుబంధం

మూల్యం 90 వేల డాలర్లు

న్యూయార్క్, మార్చి 20

"భారతదేశానికి యీనాడు ముఖ్యంగా కావలసింది సదవగాహన, విస్తృతమైనసానుభూతి" అని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చేసిన ఒక ప్రకటనను న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు ఒక లక్షుడబుల్ పెంటు రూపంలో ప్రకటించింది.

ఆ పత్రిక యీ రోజు ఒక ప్రత్యేకానుబంధాన్నికూడ ప్రకటించింది. ఇందులో జి. డి. బిర్లా, ఫ్రాంక్ ఆంథోని వ్యాపారాలతో పాటు కొందరు ఒకా అమెరికన్ పెట్టుబడిదారులు వ్రాసిన వ్యాసాలుకూడ వున్నాయి.

ఈ అనుబంధంకోసం బిర్లా కంపెనీవారు 90 వేల డాలర్లు చెల్లించినట్లు తెలుస్తున్నది.

అవినీతి చర్యలకు పాల్పడ్డ గజిటెడ్ ఆఫీసర్లకు శిక్షలు

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్ర నేరపరిశోధకశాఖ చెందిన స్పెషల్ పోలీసువారి చర్యవల్ల వలిలంగా అవినీతి, ఆక్రమ చర్యలకు పాల్పడినట్లు నిజుపు కాబడిన ముగ్గురు గజిటెడ్ ఆఫీసర్లకు, 41 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఈ మేరకు జనవరి నెలలో శిక్షలు విధించడం జరిగింది.

ముగ్గురు గజిటెడ్ ఆఫీసర్లలో ఒకరిని ఉద్యోగంనుండి తప్పించి వేయడం జరిగింది. మిగతా ఇద్దరికి వేరేరకమైన శిక్షలు విధించారు.

ప్రభుత్వ వివిధ విభాగాలకు చెందిన 26 మంది గజిటెడ్ ఆఫీసర్లకూడ, 98 మంది ఉద్యోగులకు కేంద్ర నేర పరిశోధకశాఖకు చెందిన స్పెషల్ పోలీసువారు శిక్షలు వేయించారు.

భారత్ కుఏకైక మిత్ర రాజ్యం తైవాన్!

చాంగ్ బంటు ఉవాచ

న్యూఢిల్లీ, మార్చి 20

భారత దేశానికి నిజమైన మిత్ర దేశం తైవాన్ ఒక్కటే, అదే నిజమైన చైనా అని తైవాన్ ఉపప్రదేశాంగ మంత్రి నేడిక్కడ ఒక సభలో చెప్పుకున్నారు.

ఢిల్లీలో వచ్చే మంగళవారంనుండి జరుగనున్న ఒక ఇ. రా. స. ఉపసంఘ సమావేశంలో పాల్గొనేటందుకు యీయన పనేశం వచ్చారు.

ఈయనకు ఢిల్లీ పౌరసమితివారు సన్మానం చేశారు.

పాకిస్తాన్‌లో అంతర్యుద్ధ ప్రమాదం

ఆయూబ్ ప్రసంగం

ఢాకా, మార్చి 20

పాకిస్తాన్ జాతీయైక్యతను ప్రజలు కొట్టడానికి ప్రయత్నిస్తున్న పిచ్చిస్వకర శక్తులు అంతరంగిక యుద్ధాన్ని తెచ్చిపెడితే పాకిస్తాన్ తదూపరగా వుంటాయని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నే దిక్కడన్నారు.

ప్రభుత్వపార్టీ అయిన ముస్లిం లీగ్, కౌన్సిల్ సమావేశ సంయుక్తంలో, తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లను స్వతంత్ర ప్రతిపత్తి కావాలన్న ప్రతిపక్ష కోర్కెను ప్రస్తావిస్తూ అయన యీ విషయం చెప్పారు.

ఈలాంటి దేశద్రోహకర చర్యలన్నీ చెడగొట్టడానికి తగిన చర్యలు తీసుకోవడం నిందిగా యీ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది.

వియత్నాం వెళ్ళే సోవియట్ సైనిక సరఫరాలకు అడ్డంకి

అమెరికా వ్యతిరేక పోరాటానికి చైనా నాయకుల ద్రోహం

హనోయ్, మార్చి 20

ఉత్తర వియత్నాంకు సోవియట్ సైనిక సరఫరాలు సకాలంలో అందకుండా నిరోధించడానికై చైనా మరొక ప్రయత్నానికి పూనుకొన్నదని నే డిక్కడ దౌత్యవర్గాలవారు చెప్పినట్లు రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు.

సోవియట్ సైనిక సరఫరాలను చైనా కీలక రైల్వే హబ్బులో నిలవచేసినట్లు సోవియట్ వెలువరచనుండి అందిన సమాచారాన్ని ఈ దౌత్యవర్గాలవారు ఈ సందర్భంలో ఉదహరిస్తున్నారు.

సోవియట్‌యూనియన్ శీఘ్రగతిని ఉత్తర వియత్నాంపై సైనిక సరఫరాలను అందజేయాలంటే చైనాగుండే పంపాలి. గతసంవత్సరం ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులు ఉధృతంగా సాగుతున్న తరుణంలో స్వతం ఉత్తర వియత్నాంపు సోవియట్ సైనిక సరఫరా త్వరితగతిని అందుకుంటా చైనా అనేక అవరోధాలను కల్పించిన విషయం పాఠకులకు విదితమే.

సైనిక సరఫరాలను హనోయ్‌కు విని యోగించు కోనివ్వకుండా చైనా చిక్కులు కల్పిస్తుందనీ, సముద్ర మార్గాన్ని ఉపయోగించు కొనవచ్చునని చెబుతుందని, యీ విధంగా సముద్ర మార్గంలో అమెరికా వ్యతిరేక దళాల ఘర్షణతో ఈ సైనిక సరఫరాలకు అవరోధం కల్పించడానికి ప్రయత్నిస్తూ వుందని భావించబడుతున్నట్లు దౌత్యవర్గాలవారు చెప్పారు.

నా విగేటర్లు సమ్మెవిరమించకపోతే లే ఆఫ్ ప్రకటన

శ్రీ బి.ఆర్. పాటిల్ హెచ్చరిక

బొంబాయి, మార్చి 20

సోమవారం మధ్యాహ్నానికి నావికులు తమ మూడురోజుల సమ్మెను ఉపసంహరించుకొనకపోతే లే ఆఫ్ ప్రకటించవలసి గలదని వివిధ ఎయిర్ ఇండియా సర్వీసుల సంస్థల ప్రతినిధులతో నేడు ఎయిర్ యిండియా కార్పొరేషన్ జనరల్ మేనేజర్, ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఆర్. పాటిల్ చెప్పారు.

సమ్మె పరిస్థితిపై పౌర విమానయాన మంత్రి శ్రీ సంజీవరెడ్డితో చర్చలకై శ్రీ పాటిల్ నేడు న్యూఢిల్లీ వెళ్ళారు.

కాంట్రాక్ట్ విమానాశ్రయంవద్ద పత్రికల వారితో ప్రసంగిస్తూ లే. ఆఫ్ ప్రకటించేందుకు గట్టి అవకాశాలున్నాయని అన్నారు.

సమ్మె ఫలితంగా రోజుకు 5 లక్షల రూపాయల నష్టం వస్తున్నదని అన్నారు.

మార్చి 24 న అమెరికా పర్యటించనున్న ప్రధాని ఇందిరాగాంధీ ప్రయాణం గురించి ఒక విలేకరి ప్రశ్నించగా, సమ్మె చేస్తున్న నావికుల్లకు తాము ప్రధాని ప్రయాణ విమానాన్ని అధిరోహించడానికి ఒప్పుకున్నా తాను మాత్రం అంగీకరించనని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రధాన మంత్రి పారిస్‌కి వెళ్ళడానికి ఎ.ఐ.సి. కారవెల్లి విమానాన్ని యేర్పాటు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఎయిర్ ఇండియా ఉద్యోగుల సంస్థల ప్రతినిధులు, నేరుగా పత్రికా ప్రకటన చేస్తూ మేనేజ్‌మెంటు వారితో కాదుజరిపిన సమావేశంలో తాలియ పారిశ్రామిక ట్రిబ్యునల్ అవార్డును సవరించాలన్న విషయం ప్రభుత్వానికి తెలియచేయవలసిన అవసరాన్ని గురించి మానేజ్‌మెంటును విజ్ఞప్తి చేశామని అన్నారు.

ఆరు భారత విమానాల సర్వీసు రద్దు

న్యూఢిల్లీ, మార్చి 20

ఎయిర్ హోస్టెస్‌లు అవిధేయతగానూ నిబంధనలను వ్యతిరేకంగానూ ప్రవర్తించారని ఆరోపిస్తూ అకారణంగా న్యూఢిల్లీ నుండి ఒడలుదేరే ఆరు విమానాల సర్వీసులు రద్దు చేయబడినవని. ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు నేటిరాత్రి చెప్పారు.

తమ డ్యూటీకు నివాదాయున్న స్టాఫ్‌లను రద్దుచేసినందున సమ్మెలు రీత్ర ఆందోళన చెలిబడ్డుకు. ఆ కారణంచేతనే కలకలు, అవసరమైతే సమగ్రపరంతమైన ఆర్థిక సంస్కరణలు చేయాలని మంత్రిని కోరారు.

ఈ బృహత్తర సమస్యను పరిష్కరించడం ప్రస్తుతం సాధ్యం కాదు. రెండు వార్నింగ్‌లేషన్లలో నున్న క్రమ శిక్షణా రాహిత్యం అంతమైన తమసంతరమే భవిష్యత్తులో యేమి చేయవలసిందీ పరిశీలిస్తామని మంత్రి అన్నారు.

సైకిళ్లు అభివృద్ధిచెందుతుంటే నావికుల్లకు లేదుంటానే విమానయానానికి ప్రత్యామ్నాయ నాకర్యాలు కలిగించడమేకాదు నావికుల్లకు శిక్షణ యివ్వడానికి సైనిక వ్యవస్థలను రీ సంబంధపెట్టి పోర్కొన్నారు.

నావికుల్లు లేదుంటానే బొంబాయి నుండి మాస్కో, మాస్కో నుండి లండన్ సర్వీసు పనిచేస్తున్నవి. పట్టు విడవకుండా సమ్మెకు సైకిళ్లు రోజుకు ఒక్కటి చొప్పున అయన వివరాన్ని వ్యక్తం చేశారు.

ఈ ప్రకటనకు ముందుగా మంత్రి బర్వారంగారు లోక్‌సభలో చేసిన ప్రకటనలో రోజు రాష్ట్రాలకు నష్టం చేశారు.

కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకరణ, ప్రజాస్వామ్యానికి విరుద్ధం: ఢిల్లీ సభలో శ్రీ భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20

ఈ దేశంలో కొద్దిమంది చేతులలోనే సంపద కేంద్రీకరించి బడిపుంటడం, అధికారంలోవున్న కొద్దిమంది. స్వార్థం చేయడం ప్రజా తంత్రానికి ప్రజా క్రమశిక్షణకు వ్యతిరేకమని రాజ్యసభలోని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నే డిక్కడన్నారు.

ఢిల్లీలో అనువ్రత విహార్‌వారు ప్రజా తంత్రం - ప్రజా క్రమశిక్షణ అన్న విషయంపై ఏర్పాటుచేసిన సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ భూపేష్‌గుప్తా హింసాకాండలో కార్మికులు దీనప్రజలే ముఖ్యంగా నష్టపడ్డారని అన్నారు. ఈ సదస్సు రెండు రోజులపాటు జరుగుతుంది.

ఈ హింసాకాండను ప్రత్యేక సౌకర్యాలు అనుభవించే వర్గం ప్రారంభిస్తున్నదని శ్రీ గుప్తా అన్నారు.

ఆహార ధాన్యం సంపదేనని ప్రజల శ్రేయస్సు దృష్ట్యారాక పెద్దపెద్ద వ్యాపారుల శ్రేయస్సుకే వినియోగిస్తున్నందుకు పల్లనే పశ్చిమ బెంగాల్‌లో యీ ఆందోళన ప్రారంభమయిందని అన్నారు.

ప్రజా క్రమశిక్షణ లంటే ప్రజలు లొంగిపోవటం కాదని, ప్రజలను దోచుకొనడం కాదని అన్నారు.

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది ప్రసంగిస్తూ సోషలిజం సమాజంలో హింసకుతావే లేదన్నారు.

తమ కోర్కెలను సరియైన సమాధానం లేకపోతే ప్రజలు హింసా కాండను పాల్పడ గలరని అన్నారు.

ప్రజల కోర్కెలను, భాతరు చేయక నిర్లక్ష్యంచేసిన ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లగలదని ఆయన అన్నారు.

గత సాధారణ ఎన్నికలలో 50 శాతం ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేశారని, అందువల్ల ప్రభుత్వం తన విధానాలను మార్చి, తన స్వభావాన్ని మార్చుకోవాలని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యం, బందీయిన, కాక సహేతుకతమీద బ్రతుకుతుందని ప్రజల చరిత్రకారుడు శ్రీ దారాపంత్ అన్నారు.

శ్రీరామమనోహర లోహియా. తదితరులు ప్రసంగించారు. ఉప రాష్ట్రపతి సందేశం పంపారు.

పాక్ ప్రభుత్వ పార్టీ నుండి మాజీ స్పీకర్ తొలగింపు

ఢాకా, మార్చి 20

గత వారం ఢాకాలో అసెంబ్లీ స్పీకర్‌ను అవమానపరిచారన్న ఆరోపణ క్రింద. పాకిస్తాన్ మాజీ విద్యా మంత్రి ఫాజుల్ క్వాదెర్, ప్రభుత్వ పార్టీ అయిన ముస్లిమ్‌లీగ్ నేటి రాత్రి తన సభ్యత్వంనుండి తొలగించి వేసింది.

ఈఉపఖండంవిభజించక పూర్వం ఫాజుల్ ఆ పార్టీలో చేరారు. 1963 నుండి 64 వరకు ఢాకాలో అసెంబ్లీ స్పీకర్‌గా వున్నారు.

తాష్కెంట్ ప్రకటన భారత - పాకిస్తాన్ దేశాలు సంయుక్త దౌత్య విజయం అని గత వారం విదేశాంగా వ్యవహారాలపై జరిగిన చర్చలో ఆయన వ్యాఖ్యానించారు.

రాజస్థాన్‌లో క్షామ పరిస్థితి

జైపూర్, మార్చి 20

నిరుటికంటే ఒకవాది రాష్ట్రంలో పంటలు 10 శాతం పడిపోవటంతో రాజస్థాన్‌లో కరువు పరిస్థితి చాలా తీవ్రరూపం ధరించేటట్లువుంది.

రాష్ట్రంలోని 43 శాతం గ్రామాలు ఇదివరకెన్నడు ఎదుర్కొంటున్నవని రాజస్థాన్ రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రకటించింది.

1964-65 లో ఆహార తృణధాన్యాల ఉత్పత్తి దిగుమతి చేసిన దూమి విస్తీర్ణం 249.78 లక్షల ఎకరాలయితే ఈ ఏడాది 237.71 లక్షలఎకరాలకు పడిపోయింది. వాణిజ్య పంటల స్థితిగతులు ఇలాగే వుంది.

తాగు నీటి సరఫరాకు బట్టి 15 లక్షల మంది ప్రజలు, 61 లక్షల పశువులు కరువుకు గురవుతున్నవి.

శ్రీ కె.ఎల్. ఘీ మృతి

న్యూయార్క్, మార్చి 21

ఐ.రాస. లోని భారత ప్రతినిధి వర్గం కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి శ్రీ కె. ఎల్. ఘీ ఇక్కడ మృతి చెందారు.

ఆయన వయస్సు 54 సంవత్సరాలు. ఆయన మరణానికి కారణం హార్టబీట్ గనిలో సమ్రతోనే అయన మృతి చెందారు. మృతదేహాన్ని భారతదేశానికి పంపించడానికి ఏర్పాట్లుజరుగుతున్నవి.

ఆఫ్రికాలో విద్యార్థులపై పోలీసు దుర్కలను ప్రయోగించిన స్ట్రైట్ ముతా

కాసేబలి, మార్చి 18

సమ్మె చేస్తున్న కాలేజీ యూనివర్సిటీ విద్యార్థులపై అనేకమంది - ఆఫ్రికా ఉద్యోగి సమావేశాలపై నాత్యహింసాకాండ రోడేషియా ప్రభుత్వం పోలీసు దుర్కలను ఎదుర్కోవ్ వల్ల అనుమతించింది.

ఉగాండాలో భూకంపం

పందమందికి పైగా మృతి

అనేక గృహాలు నేలమట్టం

కంపాలా, మార్చి 20

పశ్చిమ ఉగాండాలోని ద్వాండాలో నేడు సంభవించిన భూకంపం కారణంగా పందమందికి పైగా ప్రజలు మృతి చెంది వుంటవచ్చునని తెలుస్తున్నది.

కంపాలకు 150 మైళ్ళ దూరంలోగల పోర్టు పోర్టల్‌కు సమీపంలోని ఒకపట్టణంలో నేటి ఉదయం సంభవించిన భూకంపంలో అనేక యిళ్ళు నేలమట్టంకావటమేగాక పలువురు గాయపడ్డారు.

పోర్టుపోర్టల్‌కు 13 మైళ్ళ దూరంలో భూమి కృంగిపోరటంవల్ల ద్వాండా పోర్టు మార్గానికి అవరోధం కలిగింది. సహోదయ కార్యక్రమాలకు సాగిన రెండు పోలీసు హెలికాప్టర్లను ప్రమాద స్థలానికి పంపారు.

పోర్టుపోర్టల్‌లో కూడా అనేక యిళ్ళు కూలిపోయాయి. కొన్ని ప్రాంతాలలో ఐదు గంటలసేపు కూడా భూమి కంపించడం జరిగింది.

'హిందూ' పత్రికపై హక్కుల తీర్మానం

మద్రాసు శాసనసభలో

మద్రాసు, మార్చి 21

స్థానిక ఇంగ్లీషు దినపత్రిక "ది హిందూ" పై గత శుక్రవారం, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యమ్. కల్యాణి సుందరం పెట్టిన సభాహక్కుల తీర్మానాన్ని నేడు మద్రాసు శాసనసభలో స్పీకర్ త్రోసి పుచ్చారు.

గత మంగళవారం రాష్ట్ర శాసనసభలో పరిశ్రమల పద్దుపై జరిగిన ప్రసంగాలను హిందూ పత్రిక వక్రంగా చిత్రించి, అసంపూర్తిగా ప్రచురించిందని శ్రీ కల్యాణ సుందరం తన తీర్మానంలో పేర్కొన్నారు.

వామపక్షాల లేఖపై బెంగాల్ మంత్రిమండలి చర్చ

కలకత్తా, మార్చి 20

నిన్న బెంగాలు ముఖ్యమంత్రి పి. సి. సేన్‌కు వామపక్ష ఐక్యసంఘటన సంపిన లేఖను నేడు పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం అసమగ్రంగా పరిశీలించిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ నెల 18 న వామపక్ష ఐక్యసంఘటన ప్రతినిధులు, ముఖ్యమంత్రి మధ్య జరిగిన సంయుక్త సమావేశంపై అభిప్రాయాలను ఐక్యసంఘటన ఆ లేఖలో పొందుపర్చింది.

ఇండొనీషియాలో మరో మంత్రి అరెస్టు

సైనిక జెయిల్‌కు సుబాంద్రియో ప్రభృతులతరలింపు

జకార్తా, మార్చి 20

ఇండొనీషియాలో నిర్బంధకాండ ఇప్పటికీ విచ్ఛలవిడిగా కొనసాగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. సుకర్నో ప్రభుత్వంలోని మాజీ తంత్ర తపాలా శాఖామంత్రి ఎయిర్ వైస్ మార్షల్ సూర్యాదర్మ సు జకార్తా సైనిక ముఖ్యనేడు అరెస్టుచేసినట్లు విశ్వసనీయవర్గాలవారు చెపుతున్నారు.

ఇంతకుముందు అరెస్టుచేసిన విదేశాంగ మంత్రి సుబాంద్రియోతో సహా 15 మంది సుకర్నో ప్రభుత్వ మంత్రులను జకార్తాలోని సైనిక జైలుకు తరలించినట్లు వీరు చెప్పారు. ఈ జైలులో గతంలో దాయల్ ఇస్లాం తిరుగుబాటుదార్లు నిర్బంధింపబడ్డారు.

గత 8 రోజుల క్రితం సుకర్నో నుండి అధికారం హస్తగతం చేసుకొన్న సైన్యాధిపతి సుహార్తో నూతనమంత్రివర్గ నిర్మాణంపై నేడు తన సహచరులతో మంతనాలు సాగించారు. ఈ మంత్రివర్గ నిర్మాణానికి చాలా దీర్ఘ సమయం పట్టవచ్చునని రాజకీయవర్గాల వారు పేర్కొనగా సుబాంద్రియో స్థానంలో ప్రధాన మంత్రిగా డాక్టర్ జకార్తా మాజీ మేయర్ సుమర్నో ప్రభుత్వ ఉపప్రధానమంత్రిగా నియమితులయినట్లు రాయిటర్ విలేకరి కథనం.

సుకర్నో ఇప్పటికీ 'బోగోర్' భవనంలో "గృహనిర్బంధం"లోనే ఉన్నారు. అయితే సుకర్నోను అధ్యక్ష స్థానంనుండి తొలగించే ఉద్దేశ్యం సుహార్తో సైనికబృందానికు లేదనీ, అలా చేస్తే దేశం మళ్ళీ కొత్త సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందనీ ఈ బృందాధినేతలు అభిప్రాయపడుతున్నారని అధికార వర్గాలవారు చెపుతున్నారు. సుకర్నోను అధ్యక్షస్థానం నుండి తొలగిస్తే ఇండొనీషియాలో పదవీ కాంక్షతో ఉన్నవారు పదవికోసం పోరాటం సాగించగలవని, తత్ఫలితంగా అంతర్యుద్ధ ప్రమాదం ఏర్పడగలదని వీరు అన్నారు.

మార్చి 22

ప్రదర్శనలకు పలుచోట్లసన్నాహాలు

ఏలూరు, మార్చి 20

పశ్చిమ గోదావరిజిల్లా ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు, కార్మికసంస్థల ప్రతినిధులు ఈ రోజు పువయం 9గంటలకు శ్రీ యం. వి. యన్. కపర్డీ అధ్యక్షతన గాంధీ స్కూలులో సమావేశమై మార్చి 23 న ఇచ్చే నిలుపుదల కార్యక్రమాన్ని, 22 న పూరేగింపు కార్యక్రమాన్ని చర్చించి ఒక సమన్వయ కమిటీని ఎన్నుకొన్నారు.

మార్చి 22 న అన్ని కేంద్రాలలో పూరేగింపులు, బహిరంగ సభలు జరపాలని నిర్ణయించారు.

మార్చి 22 న ఏలూరులో, జరిగే పూరేగింపులో ప్రభుత్వోద్యోగులు, యితర ప్రభుత్వ సంస్థల కార్మికులు జరిపే పూరేగింపులో జూట్, సీనార్, బీడీ కార్మికులు పాల్గొనగలరు బోలున్నారు.

సమావేశం ఈ పని నిలుపుదల, 22 పూరేగింపు కార్యక్రమాన్ని సమర్థవంతానికిగాను విరాళాలు విజ్ఞప్తి చేయగా హాజరయి

భారతీయ భాషలకు హిందీ లింకు భాష
శ్రీ సత్యనారాయణసిన్హా ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 19

భారతదేశంలో భాష లన్నింటికీ హిందీ లింకు భాష అనీ, భారతదేశం భారతదేశంగా వున్నంతవరకు హిందీ లింకు భాషగానే వుంటుందనీ నే డిక్కడ పార్లమెంటరీవ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా అన్నారు.

దేవనాగరి లెఖిగ్రాములను విస్తృత పరచే పథకాన్ని ఆయన ప్రారంభిస్తూ పై విషయాన్ని చెప్పారు.

భారతదేశంలాంటి విశాలమైన దేశానికి లింకు భాష అవసరమని ఆయన అన్నారు.

హిందీ మాట్లాడే ప్రాంతంలోని ప్రజలు కూడా యింకా హిందీలోనే లెఖిగ్రాములను పంపే అలవాటులోనే వున్నారని, ఈ అలవాటును మార్చవానికి ప్రయత్నాలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోయినవి

ది. 27-2-66 రాత్రి గం. 8-30 ల మధ్య మచిలీపట్నం - గుంటూరు ప్యాసింజెరులో ప్రయాణము చేయుచున్న నా తాలూకు ఎర్రరంగు ప్లాస్టిక్ సూటుకేసు బెజవాడ - గుంటూరు స్టేషన్‌లమధ్య పోయినది. అందులో బట్టలుతోపాటు నా తాలూకు ఈ క్రింది సర్టిఫికెట్లుకూడ యున్నవి.

1. 1954 సం॥ రిజిష్టరు నెంబరు 9543 గల S. S. L. C. పుస్తకము.
2. 1962 సం॥ రిజిష్టరు నెం. 1572 గల B. C. E. సర్టిఫికెట్టు.

1956 సం॥ రిజిష్టరు నెం. 3724 గల ఇంటర్మీడియట్ ప్రొవిజనల్ సర్టిఫికెట్టు యింకా మరియు ఇతర సర్టిఫికెట్లుగల కవరు (దానిపై నా ఎడ్రసు వుంది)

కావున వాటిజాడ తెలిసినవారు దయచేసి వాటిని ఈ క్రింది ఎడ్రసుకు పంపించిన తగు బహుమాన మీయబడును.

ఎడ్రసు: వి. వి. సీతారామయ్య, సూపర్‌వైజర్ (P. W. D), ఎన్. ఎస్. కెనాల్స్ సెక్షను, రొంపేర్ల, నర్సరావుపేట తాలూకా, గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

చిన్నగంటాం గ్రామ పంచాయతీ

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా చిన్నగంటాం గ్రామపంచాయతీ ఏరియాలోగల ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు గాను సీలువేసిన టెండర్లు యీ దిగువ సంతకము చేసినవారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని ది 29-3-66 వ తేదీ మంగళవారము సాయంత్రము 4 గంటలకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరులో యున్న టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ధరావతు చెల్లించి కలిసి టెండరుకు జతపరచి దాఖలు చేయవలెను. సకాలములో అందని, ధరావతు చెల్లించని టెండర్లు అంగీకరింపబడవు. మిగిలిన వివరములు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు తెలుసుకొన వచ్చును.

చిన్నగంటాం పంచాయతీ ఆఫీసు బిల్డింగ్ కట్టుటకు.

ఎస్టిమేటు మొత్తం రు. 17000-00.

చెల్లించవలసిన ధరావతు రు. 850-00.

(సం.) పి. వి. రాఘవయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



తెలుగులో

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

	పేజీలు	రు.
1. మార్క్సు, ఎంగిల్స్, మార్క్సిజం —వి. ఐ. లెనిన్	620	2-25
2. ఆసియా జాగృతి ...	118	0-75
3. సోషలిస్టుభావశాస్త్రసంస్కృతి ...	96	0-20
4. శాంతియుత సహజీవనం ...	175	0-75

★

పోస్టేజి అదనం: ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

లూధియానాలో తిరిగి ప్రశాంత పరిస్థితి

లూధియానా, మార్చి 20

పదకొండు రోజుల తర్వాత నే డిక్కడ బాజార్, తదితర ప్రాంతాలలో పెక్కు దుకాణాలను తెరిచారు.

పగటిపూట కర్ఫ్యూకూడా తొంగించబడింది. ముందు జాగ్రత్తకోసం రాత్రి ఎనిమిది నుండి ఉదయం ఆరు గంటలవరకు బాజార్‌లో కర్ఫ్యూ విధించారు. ఇది మార్చి 24 వరకు అమలులో వుంటుంది.

యజ్ఞదత్తశర్మ ఆరోగ్య పరిస్థితి

పంజాబీ సుబా ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆమరణ నిరాహార దీక్ష జరుపుతున్న జన సంఘం నాయకుడు యజ్ఞదత్తశర్మ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే వుందని నేటి ఉదయం ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి అయినను నిద్ర పట్టలేదు.

పంజాబు రాష్ట్రంయొక్క దాని ప్రజలయొక్క ఐక్యతకు వ్యతిరేకమైనదని దానికొరకే తాను ఆ మరణ నిరాహారదీక్ష జరుపుతున్నానని సంత్‌ఫతేసింగ్‌కు యజ్ఞదత్త శర్మ జవాబు వ్రాశారు.

తాను జరుపుతున్న ఆమరణ నిరాహార దీక్షను విరమించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సంత్‌ఫతే సింగ్ వ్రాసినకాబును సమూహంగా ఆయన ఇది వ్రాశారు.

స్వామివేదానంద సరస్వతి 4 పౌన్లు తగ్గుదల

పంజాబీసుబా ఏర్పాటుకు వ్యతిరేకంగా అంబాలాలోని ఆర్య సమాజ్ భవనంలో ఆమరణ నిరాహార దీక్షను మార్చి 19 న ప్రారంభించిన స్వామి వేదానంద సరస్వతి నాలుగు పౌన్లు బరువు కోల్పోయారు.

అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగానే వుందని ఆయనను పరీక్షించిన డాక్టర్లు తెలిపారు.

పంజాబ్ ప్రజలకు శ్రీ వినోబాభావే విజ్ఞప్తి
పంజాబీ సుబా వ్యతిరేక ఆందోళన విరమించమని

పంజాబీ సుబాను ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ కార్యవర్గంచేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రస్తుతం జరుపుతున్న ఆందోళనను హిందువులు పిక్కుల మధ్య సోదర భావాన్ని సృష్టించేందుకుగాను వెంటనే విరమించాలని సర్వోదయ నాయకులు శ్రీ వినోబాభావే పంజాబ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పంజాబీ భాష మాట్లాడే ప్రజలకు వేరే ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందు వల్ల ఎవరికి ఎటువంటి హానీ జరగబోదని. హిందీభాష, పంజాబీ భాష మాట్లాడే ఉభయ ప్రజలకు పంజాబీసుబా ఏర్పాటువల్ల మేలే ఒనగూడుతుందని శ్రీ వినోబాభావే అన్నారు.

ఈ పంజాబీసుబా ఏర్పాటు విషయమై ఏ విధమైన సందేహమున్నా దానిని తాను వ్యతిరేకించి వుండేవాడినని కూడా ఆయన అన్నారు.

పంజాబీసుబాకు వ్యతిరేకంగా ప్రస్తుతం పంజాబ్‌లో జరుగుతున్న ఆందోళనను, విరమించ వలసిందిగా పంజాబ్ ప్రజలను కోరుతూ చేసిన ఈ విజ్ఞప్తి ప్రకటనను శ్రీ వినోబాభావే నేడు వారణాసిలో విడుదల చేశారు.

భాషా ప్రయుక్తంగా రాష్ట్రాల విభజన జరగాలన్న దానికి అనుగుణంగానే పంజాబీ సుబా ఏర్పాటవుందని ఆయన తన ప్రకటనలో చెప్పారు. పంజాబీసుబా ఏర్పాటును అంగీకరించకపోవటం అంటే మన భాషా ప్రయుక్త రాష్ట్రాల సూత్రానికి అర్థమేలేదని శ్రీ వినోబాభావే తన ప్రకటనలో పేర్కొన్నారు.

పంజాబీసుబా ఏర్పాటులో కొన్ని జిల్లాల విషయమై అభిప్రాయ భేదాలువుంటే వుండవచ్చునని అందుకొరకుఒక సరిహద్దుకమిషన్ ఏర్పాటు చేయబడుతుందని. అది అటువంటి విషయాలను పరిశీలిస్తుందని చెప్పారు.

కొలది రోజుల క్రితం తమ మాతృభూమి రక్షణార్థంహిందువులు, సిక్కులు. మనస్సులు తమ రక్తాన్నిఒడ్డి ఐక్యతతో ఒకటై నిలచి పోరాడారని, ఆటువంటివారు ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విధంగా ఆందోళన జరపటం విజ్ఞతకాదేదని, హిందువుల, సిక్కుల ప్రయోజనాలకు, దేశ ప్రయోజనాలకు నష్ట దాయకమని శ్రీ వినోబాభావే అన్నారు.

మీరటలో హర్తాల్

పంజాబీ సుబాను ఏర్పాటు చేయాలన్న కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానానికి నిరసనగా మీరట్‌లో నేడు హర్తాల్ జరిపారు.

ఈ హర్తాల్ జనసంఘం పిలుపు ననుసరించి జరిగింది.

పట్టణంలో మేజస్ట్రేటు 144వ సెక్షన్ విధించారు. ఇది నెలరోజులపాటు అమలులో వుంటుంది.

యువజన సంఘాల నిరసన

పంజాబీసుబా ఏర్పాటుకు వ్యతిరేక ఆందోళన సందర్భంలో జరుపుతున్న విచ్ఛిన్నకర చర్యలను పాట్నాలో వివిధ యువజన సంఘాలు సంయుక్తంగా జరిపిన సమావేశం నేడు ఖండించింది

దేశంలోని మతశక్తులపట్ల యువజనులు జాగరూకతతో వ్యవహరించాలని సమావేశం యువజనులకు విజ్ఞప్తిచేసింది.

రాష్ట్రంలోని వివిధవర్గాల మధ్య సామరస్యంకోసం కృషిచేయాలని పంజాబ్ ప్రజలకు ముఖ్యంగా పంజాబ్ యువజనులకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పంజాబీ సుబా ఏర్పాటు ప్రజల వాంఛలకు అనుగుణ్యంగావుందని పంజాబు సుబా ఏర్పాటును సమర్థిస్తూ ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది.

'బ్లీడింగ్ మద్రాసు' కోటా పద్ధతి రద్దుకై డిమాండ్

మద్రాసు, మార్చి 20

బ్లీడింగ్ మద్రాస్ పథకం ఎగుమతిదార్ల మాష్టర్ వీవర్ల చేనేత పనివారల సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

బ్లీడింగ్ మద్రాస్ పథకం ఎగుమతులకు కోటా పద్ధతిని విడనాడ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఈ పథకం ఎగుమతులను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని, యిచ్చే బదులు కోటా పద్ధతిని ప్రవేశపెట్టినందువల్ల, అమెరికాకు జరిగే ఎగుమతులు సంభవించి పోవటం జరిగిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

బ్లీడింగ్ మద్రాస్ పథకంయొక్క ఎగుమతి ధరను తగ్గించుటకు అనుమతించాలని వీరు మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

ఈ పథకం నిల్వలు పేరుకుపోయిన కారణంగా ప్రభుత్వం సహాయ పథకాన్నిరూపొందించినందుకు ఈ సమావేశం హర్షాన్ని ప్రకటించింది.

నూలుపైన, దూదిపైన తిరిగి కొత్తగా విధించిన సుంకాలను ఉపసంహరించుకోవలసిందిగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రిని కోరుతూ సమావేశం మరొక తీర్మానం చేసింది.

దక్షిణ భారత మిల్లు యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. పి. పొన్నుస్వామి చెట్టియార్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు. మద్రాస్ జాతీయ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఎన్. ఏ. మజీద్ అధ్యక్షత వహించారు.

ఆహారమంత్రి ఆంధ్ర పర్యటన సమాప్తి
ఢిల్లీ తిరిగి రాక

న్యూఢిల్లీ, మార్చి 20

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్‌లో తన పర్యటన ముగించుకొని నేడిక్కడకి తిరిగి వచ్చారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తన పర్యటన సందర్భంలో సాంద్ర వ్యవసాయ పథకం అమలులోవున్న పశ్చిమ గోదావరి జిల్లాలో అనేక ప్రాంతాలు పర్యటించారు.

ఈ జిల్లాలో అధిక పంటసాయమిచ్చే తైచుంగ్ నెటివ్ - 1, తైచాన్ - 2, తైవాన్ - 3 రకాల వరి భారీగా పండించబడుతుంది.

తనపర్యటనసందర్భంలోతాడేపల్లిగూడెం, ఉణుములో జరిగినసభలలో శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అధికోత్పత్తి కార్యక్రమంలో ఆంధ్ర రైతాంగం చొరవనూ, ఉత్సాహాన్ని ప్రశంసించారు.

భారతీయ రైతు సామర్థ్యంపట్ల తన విశ్వాసాన్ని ప్రకటిస్తూ నేటి వర్షాభావ పరిస్థితులలో సైతం, ప్రత్యేకించి రాయలసీమ తరుణంలో పైరు దక్కగా పున్నందుకు ఆయన తన సంతోషాన్ని వ్యక్తీకరించారు.

మొట్ట మొదటి హిందీ టెలిప్రింటర్‌ని హిందుస్థాన్ టెలిప్రింటర్స్ లిమిటెడ్‌వారు 1967 లో తయారు చేయగలరని వార్త.

అమెరికా స్థావరాలపై చర్చలు
అమెరికాకు ఫ్రాన్సు ఆహ్వానం

పారిస్, మార్చి 20

తమ దేశంలోవున్న 21 అమెరికా విమాన సైనిక స్థావరాలపై అధికారం తమకు కల్పించే నిమిత్తం చర్చలు జరుపడానికి వచ్చే మూడు వారాల లోపల ఫ్రాన్సు అమెరికాను ఆహ్వానించి నున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా నేడు యిక్కడ తెలిసింది.

ఈ చర్చలు త్వరిగా చేయలేకపోతే ఫ్రాన్సు, అమెరికా దళాలకు వెంటనే వెళ్ళిపోవలసిందిగా తెలుపగలదని కూడా తెలుస్తున్నది.

తమ దేశంలోవున్న అన్ని విదేశీ స్థావరాలపై సార్వభౌమాధికారం కలిగి యుండడానికి ఫ్రాన్సు గతవారం తన నిర్ణయాన్ని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ స్థావరాలను తన అధికారం క్రిందకు తీసుకొనే విషయంపై ప్రతిపాదనలను ఫ్రాన్సు చేస్తుంది.

బ్రిటన్‌లోవున్న అమెరికా స్థావరాలపై బ్రిటన్‌కు యెలాంటి అధికారం వుండో అలాంటి అధికారమే తన దేశంలో నావరాలపై గూడా వుండాలని ఫ్రాన్సు తెలియచేస్తున్నది.

భారత - పాక్ సంఘర్షణలో రు 50 కోట్ల నష్టం

న్యూఢిల్లీ, మార్చి 18

గత సెప్టెంబరులో భారత - పాకిస్తాన్ సంఘర్షణలో 50 కోట్ల రూపాయల నష్టం జరిగిందని, యిందులో పోగొట్టుకొన్న సామాగ్రివిలువగూడావుందని రక్షణమంత్రిత్వశాఖ నేడు విడుదలచేసిన, 65, 66 సంవత్సరపు వార్షిక నివేదికలో తెలియచేయబడింది.

ఇదిగాక, పౌర జీవితానికి, ఆస్తులకు నష్టం గలిగిందనికూడా తెలియచేయబడింది.

భారత - సోవియట్ మైత్రి

(2 వ పేజీ తరువాయి)

కార్యకలాపాలను రూపొందించడం.

అలాగని, భారత సోవియట్ సంబంధాలు అన్నీ మన యిస్కాన్ ద్వారానే, మన వేదికపైనే జరుపాలనుకోవడం అర్థంలేని సాహసమే. అన్నింటా మనం ప్రేలుపెట్టడం అనవసర ప్రసంగం వంటిది. వృథాప్రయాస కూడా! మన పరిధులను, మన శక్తిని ప్రశాంతంగా అంచనా వేసుకోవాలి. ఆమేరలోనే కార్యక్రమాలు చేపట్టాలి.

అఖిల భారత కార్యక్రమం

పీటర్సబర్గ్ వ్యవసాయంలో నుంచుకొనే, మన జాతీయ సమితి యీ 15 వ సంవత్సరానికి వాస్తవిక పరిస్థితుల కనుగుణ్యమైన కార్యదర్శన ప్రణాళికను రూపొందించింది. అందలి ముఖ్యాంశాలను క్లుప్తంగా సమీక్షిద్దాం!

1. ఏప్రిల్, మే మాసాలలో మొత్తం నాలుగు వారాల వ్యవధిలో దేశంలోని ముఖ్య నగరాలలో (బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలోనేగాక ఎర్నాకులం, చండీగర్, హైద్రాబాద్, కటక్‌లలోకూడా) భారత - సోవియట్ సాంస్కృతికోత్సవాలు పెద్దఎత్తున, ప్రజలందరికీ అందుబాటుగానుండే పక్కీలో జరపాలి.

2. రెండు దేశాల యువజనుల మధ్య పరస్పరావగాహన పెంపొందించాలి. ఇందుకు ప్రోత్సాహకరంగా అఖిలభారత స్థాయిని "సోవియట్ యువ జీవితం" గురించి వక్తృత్వ పోటీలు జరపాలి. విజేతలకు సోవియట్ పర్యటనను అవకాశమిస్తారు.

3. విద్యారంగంలోను, వైద్యరంగంలోను, విశ్వవిద్యాలయాల మధ్య సన్నిహిత సంబంధాలకు దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించాలి.

4. "భారత - సోవియట్ స్నేహభవనం" బొంబాయిలో కీ. శే. డాక్టరు. బాలిగా స్మారక చిహ్నంగా నిర్మించాలి. దీనికి దేశమంతటా విరాళాలు ప్రోగుచేయాలి.

5. శాఖల నిర్మాణానికి దోహదకరంగా ఉండాలని జాతీయ సమితి ప్రచురిస్తున్న "యిస్కాన్ బులెటిన్"(మాసపత్రిక)"అమిటీ"లకు (3 మాసాలకొకసారి) పరిధిగా పదువరలను, చందాదారులను సేకరించాలి.

సూత్న కార్యశైలి కావాలి!

ఇస్కాన్ కార్యకలాపాలు "మూడు పువ్వులూ, ఆరు కాయలూ" పథకం విషయ మంపంపరలతోనే నిండియున్నాయని భావించరాదు. ఏదో జ్ఞాపకం వచ్చినప్పుడు హడావుడిగా సభలు జరపడం, తర్వాత పాలపొంగులాగ ఎప్పుడు వల్లారిపోవడం చాలశాఖలను పొర్యంగా వత్తున్న ఆనవాయితీ అయ్యింది. దీనికి ప్రధాన కారణం చాల మంది ఇస్కాన్ కార్యకర్తల కార్యశైలి లోపమాయిష్టం కావడమే. దీర్ఘకాల ప్రణాళిక ప్రకారం పనిచేయడం అలవడలేదు. "వచ్చే 3 నెలల్లో మీ శాఖ ఏమేం చేయబోతున్నదీ?" అనే ప్రశ్నకు తడుముకోకుండా సమాధానం చెప్పగల కార్యకర్తలు చాల అరుదు. "మన సంఘం ఉత్సవ విగ్రహంవంటి నిర్జీవమైన షోపీస్‌కాదు. నిరంతరం ప్రవహించే జీవనది" అనే అవగాహన అంతా అవరచుకోవాలి: ఎవరో ఒకరు బయటినుంచి వచ్చేదాకా ఫార్గానకపోతే ఇస్కాన్ సమావేశాలు రక్తి కట్టవు. జయప్రదంకాపు అనే నిరాశావాదాని విసర్జించాలి. ఏదో ఆత్మ సంతృప్తి కోసమో, లేక మరెవరినో సంతుష్టివరచాలనో, మొక్కుబడులతీర్చే, లాంఛనప్రాయ సంస్థ కానేరాదు మన యిస్కాన్-మన దేశ భవిష్యత్తును ఉజ్జ్వలంగా, స్వతంత్ర ప్రాతిపదికపై తీర్చిదిద్దదానికై ఉపయోగపడే ప్రముఖ జాతీయ సంస్థలలో ఒకటి. ఈ సంస్థను పటిష్ఠంచేయడం ద్వారా మనం మనదేశానికి సేవ చేస్తున్నాం అనే అవగాహన కార్యకర్తలకు రావాలి.

మన సంస్థ అఖిలభారత స్థాయిలో చేపట్టిన కార్యక్రమం అవరణలో పెట్టడం సులువేమీ కాదు. అదంతా జయప్రదం కావాలంటే, ఏదో కొందరు వ్యక్తులు, కార్యకర్తలు, కొన్ని శాఖలు మాత్రమే పని చేస్తే చాలదు. ఉన్నశాఖలన్నీ కదలాలి. క్రొత్తవి ఏర్పడాలి. కార్యకర్తలు ఒంటెద్దుగా గాక, సమిష్టిగా సంప్రతించుకొని సజీవమైన కార్యకలాపాలను చేపట్టాలి. ప్రజల సహకారం సంపాదించాలి. వారినుంచి విరాళాలద్వారా నిధులు చందాలద్వారా తగిన ఆర్థిక వనరు అన్ని స్థాయిలలోను ఏర్పరచుకొని స్వయం పోషకత్వం సాధించవలసే గాక, రాష్ట్ర సమితి, జాతీయ సమితి కార్యాలయాల నిర్వహణకు చంద్రునికో నూలుప్రోగన్నట్లు ఉడతాసాయమైనా చేయాలి. అంతటితో దాలదు. రాష్ట్రంలోని వివిధ శాఖల కార్యకలాపాలను సమన్వయపరచుకోవాలి. ఎవరికి వారే యమునాతీరే అన్న పద్ధతి అలవాటు కాకుండా రాష్ట్రసమితి శ్రద్ధవహించాలి. శాఖలకు, జాతీయసమితికి మధ్య పోస్టాఫీసు లాగాకాక, సజీవమైన సంబంధం, సూచనలు యిచ్చే మార్గదర్శిగా, నాయకత్వం మాటలలో గాక చేతలలో చూపాలి. ఇవన్నీ నిజమైనవే, మన కార్యక్రమం సూచికనూ రూపొందించుకుందాం. దేశప్రగతికి తోడ్పడిన వాళ్ళమౌతాం.

"మన రెండు దేశాల మైత్రిని సుస్థిరం చేయడానికి ఇస్కాన్ ప్రశంసనీయమైనకృషి చేసింది. ఆ కృషిని యింకముందు కూడా ఇస్కాన్ సాగించగలదని ఆశిస్తున్నాను" — ఈ విధంగా నాటి ప్రధాని శాస్త్రి లూధియానా మహాసభకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. వారి యీచూపు ఫలింపచేయడానికి దేశమంతటా సోదర రాష్ట్రశాఖలవలెనే మన ఆంధ్ర రాష్ట్ర శాఖ కూడా శాయశక్తులా పని చేయాలి. అందుకు తగిన ప్రాతిపదిక, త్వరలోనే జరుగనున్న రాష్ట్ర మహాసభ ప్రసాదించగలదని విశ్వసిద్దాం!

వియత్నాం యుద్ధానికి మరో 27½ కోట్ల డాలర్లు
అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేమ జూరు

వాషింగ్టన్, మార్చి 20

వియత్నాంలో యుద్ధ విస్తరణకు దక్షిణ వియత్నాంకు మరో 27 కోట్ల 50 లక్షల డాలర్లు మంజూరుచేస్తూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఒక బిల్లుపై సంతకం చేసినట్లు నేటి రాత్రి అమెరికా అధ్యక్ష భవనం నుంది ప్రకటన వెలువడింది.

ఈ బిల్లులో మొత్తం విదేశీ ఆర్థిక సహాయంక్రింద 41 కోట్ల 50 లక్షల డాలర్ల అదనపు సహాయాన్ని మంజూరు చేయడానికి జాన్సన్ ఉత్తర్వు చేశారు. ఈ మొత్తంలో 27 కోట్ల 50 లక్షల డాలర్లు వియత్నాంలో యుద్ధవిస్తరణకు వినియోగింపబడతాయి.

ఉత్తర వియత్నాంలో 6 అమెరికన్ విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాంపై బాంబులదాడి చేయడానికి వచ్చిన ఆరు అమెరికా విమానాలను గత మూడురోజుల్లో ఉత్తర వియత్నాం కూల్చివేసిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. వీటిలో ఇప్పటికి మొత్తం 918 అమెరికా యుద్ధ విమానాలను ఉత్తర వియత్నాం కూల్చివేసింది.

హాటన్ రాష్ట్రంలో ఉత్తర వియత్నాం సేనలు నేడు రెండు అమెరికా యుద్ధ విమానాలను కూల్చివేసి, పైలాటులను బందీ చేశారు.

వియత్నాంలో సైనిక జోక్యంలో బ్రిటన్ చేరదట

వియత్నాంలో జరిగే ఎలాంటి సైనిక జోక్యంలోనూ బ్రిటన్ పాల్గొనదోసని బ్రిటిష్ విదేశాంగశాఖమంత్రి మైకేల్‌స్టీవర్డ్ నేటి రాత్రి లండన్‌లో ప్రకటించారు.

వియత్నాంలో శాంతి సాధన అమెరికా తన లక్ష్యంగా ప్రకటిస్తున్నందు వల్లన తాను అమెరికా చర్యను బలపరచానన్నారు.

పొందు ఒలువ నిలబెట్టడానికి అమెరికా యిచ్చిన ఆర్థిక సహాయం బ్రిటన్ వియత్నాం విధానంపై ఏ మేరకు ప్రభావాన్ని కలిగించిందన్న ప్రశ్నకు "అలాంటిదేమీ లేదని" సమాధాన మిచ్చారు.

మరొకగస్తీ కేంద్రం గెరిల్లాల పతనం

సైగాన్‌కు 340 మైళ్ళ దూరంలో ఉన్న దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనిక గస్తీ కేంద్రాన్ని నిన్న గెరిల్లాలు వశపరచుకున్నారని సైగాన్ ప్రభుత్వ సైనిక ప్రతినిధి ఒకరు నేడు సైగాన్‌లో ప్రకటించారు.

ఈ గస్తీ కేంద్రంలో పందమంది సైనికులు మాత్రమే ఉన్నారనీ, 3వంద మంది గెరిల్లాల దళం ఈ కేంద్రంపై దాడిచేసి అనేకమంది సైనికులను వధించిందని అతడు పేర్కొన్నాడు.

ఈ కేంద్రంలో చావగా మిగిలిన సైనికులను గతరాత్రి హెలికాప్టర్ సహాయంతో అక్కడనుండి ఖాళీ చేయించడం జరిగిందన్నారు.

గెరిల్లాలు నేటి తెల్లవారుఝామున క్వాంగ్‌నై సమీపంలోని మరొక గస్తీ కేంద్రంపై దాడిచేశారు.

అమెరికా మెరైన్ సైనికులు బాంబర్ యుద్ధ విమానాల సహాయంతో దక్షిణ వియత్నాం ఉత్తర తీర ప్రాంతంలోని పంటపొలాలపై దాడి చేసి 11 మందిని వధించారని ఈ సందర్భంలో అమెరికా సైనికులుకూడా స్వల్పంగా నష్టపడ్డారని చెప్పబడుతున్నది.

మరొక అమెరికాసైనిక బలగం సైగాన్‌కు ఈశాన్యంగా 190 మైళ్ళ దూరంలో దాడిచేసి 18 మంది గెరిల్లాలను చంపినట్లు, అమెరికా సైనికులు కొద్దిమంది చనిపోయినట్లు ఈ ప్రతినిధి తెలిపారు.

నిన్న దానాంగ్‌కు 12 కిలోమీటర్ల దూరంలో గెరిల్లాలతో జరిగిన పోరాటంలో తమ నౌకాదళ సైన్యానికి అతి స్వల్పంగా మాత్రమే నష్టం జరిగిందని, అమెరికన్ వర్గాలు చెప్పుచుంటున్నవి.

ఈ ప్రాంతంలో అమెరికన్ సైనికులు గెరిల్లాల ఒక చిన్న జట్టును వెంబడించి తరిమడానికి ప్రయత్నించి గెరిల్లాల చక్రబంధంలో యిరుక్కొని వారి కాల్పులకు గురైనారు.

దానంగ్‌కు 4 కిలోమీటర్ల దూరంలో ఒకచోట మందు పాతర ప్రేలి అమెరికన్ సైనిక యింజనీర్లు కొందరు మరణించారు.

మిగతా దక్షిణ వియత్నాంలో మూడు చోట్ల పెద్దస్థాయిన అమెరికన్ సైన్యాలు గెరిల్లాల కోసం గాలించు తున్నవి. వారి అర్చాటమే తప్ప గెరిల్లాలు ఎక్కడున్నారో వారికి అంతు చిక్కడం లేదట.

లావోస్ సరిహద్దుకు రెండు కిలోమీటర్ల దూరంలో సావజ అనేచోట, ఉత్తర వియత్నాం సైనికకేంద్రం అంటూ నిన్న భారీ బాంబర్ విమానాలతో దాడిచేశారు.

నందా చర్చలు

(1 వ పేజీ తరువాయి)

వేళంలో పంజాబ్ నాయకులు చేసిన ప్రతిపాదనలనూ, తన వైఖరిని గురించి వివరించారు.

ఉదయం జరిగిన సంభాషణల్లో న్యాయశాఖామంత్రి శ్రీ జి. యస్. పఠక్, హోం విమానశాఖ మంత్రి శ్రీ యస్. నంజీవరెడ్డి సైతం పాల్గొన్నారు. కామరాజు సాయంత్రం సమావేశంలో పాల్గొనలేదు.

చండీఘర్‌నుండి తిరిగి వచ్చిన కేంద్ర మంత్రివర్గకార్యదర్శి శ్రీధర్మవీర్ సాయంత్రం చర్చల్లో పాల్గొన్నారు.

ఈ సంభాషణల్లో పంజాబ్ మాజీ మంత్రి శ్రీ యస్ ప్రధాన పాత్ర వహిస్తున్నారు. ఉదయం సంభాషణల అనంతరం ప్రతిష్టంభన ఏర్పడినప్పటికీ సాయంత్రం సమావేశంలోగణనీయమైన అభివృద్ధి గోచరించినది. రేపటి సమావేశంలో ఏదో ఒకనిర్ణయం జరగగలదని ఆయన అన్నారు.

నుబా వ్యతిరేక ఆందోళన వెనుక కొంత మంది ప్రముఖ కాంగ్రెస్ వ్యక్తులు ఉన్నారని ఒకవారం పంజాబ్‌లో పర్యటించి నేడిక్కడికి వచ్చిన సంయుక్త సదాచార సమితి జనరల్ సెక్రటరీ శ్రీ రామనాథ్‌సేన్ శ్రీ నందాకు తెలిపినట్లు భావించబడుతున్నది.

కామరాజ్‌తో రామకిషన్ భేటీ

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని రాష్ట్రంలోని పరిస్థితిని గురించి వివరించారు. ఏమ్యాట పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ భగవత్ దయాల్, పంజాబు శాసనసభ్యులు శ్రీ యుధిష్ఠిర్ గులాబ్‌సింగ్, మోహన్‌లాల్, పంజాబ్ శాసనసభ స్పీకరు శ్రీ హర్భాన్స్‌లాల్ కూడా కాంగ్రెస్ అధ్యక్షుని కలుసుకొన్నారు.

మార్చి 26

పనిబంద్ ఉద్యమానికి నెల్లూరులో సన్నాహాలు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, మార్చి 21

రాష్ట్రోద్యోగుల కనుపుత్వ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా యీ నెల 28 న క్యాజువల్ లీవులు పెట్టి తమ తమ డ్యూటీలకు గైరుహాజరు కావలసిందిగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకందరుకూ పిలుపునిస్తూ నెల్లూరులో నిన్న సమావేశమైన నెల్లూరు జిల్లా పరిషత్ సెకండరీ, స్కూళ్ళ ఉపాధ్యాయుల కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

తమ న్యాయసమ్మతమైన కోర్కెలు సాధించడానికి యస్. జి. వో. లు తలపెట్టిన ఉద్యమానికి నెల్లూరుజిల్లా పరిషత్ ఉపాధ్యాయులందరూ సంపూర్ణ సహకారం ఇస్తున్నారు. మార్చి 28 న జరిగే రాష్ట్రోద్యోగుల ఉద్యమం సంపూర్ణ విజయం సాధించబడగలదు.

నెల్లూరు జిల్లా ప్రభుత్వవాహనాల డ్రైవర్ల నిర్ణయం

రాష్ట్రోద్యోగుల డిమాండ్లను తీర్చడంలో ప్రభుత్వం ప్రదర్శించు తున్న అసంతృప్తికర వైఖరికి నిరసనగా, యీ నెల 28 న జరిగే పనిబంద్ కార్యక్రమంలోనూ యీ నెల 22 జరిగే ప్రదర్శనంలోనూ పాల్గొనడానికి. నిన్న యిక్కడ జరిగిన నెల్లూరు జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ విస్తృత సమావేశం ఏకగ్రీవంగా అమోదించింది.

ఈ సమావేశానికి ప్రభుత్వ శాఖల డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రసూల్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో శ్రీ రసూల్, ఉపాధ్యక్షుడు శ్రీసుబ్బన్న, కార్యదర్శి, శ్రీ సుబ్రహ్మణ్యం, జిల్లా మోటారు కార్మికుల యూనియన్ ప్రధానకార్